సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 01 నవంబర్ 2022 మంగళవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 252



# కాపు ద్రోహి జగన్‌రెడ్డి



6

కాపుల అణచివేతే లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన : కిమిడి



4

కాపులను ముంచేసిన జగన్ మోసపు రెడ్డి : చినరాజప్ప



4లో

సొంత సామాజికవర్గానికే అన్యాయం చేస్తున్న కాపు మంత్రులు : అశోక్‌బాబు

- 5శాతం రిజర్వేషన్ తొలగించి తీరని అన్యాయం
- కాపు కార్పొరేషన్ నిర్వీర్యం
- రంగా హత్యలో ప్రధాన ముద్దాయి కుమారుడు దేవినేని అవినాష్‌కి వైకాపాలో పెద్దపీట
- వంగవీటి రంగాను హత్య చేయడం తప్పు లేదని వ్యాఖ్యలు చేసిన గౌతంరెడ్డికి ఫైబర్‌నెట్ కార్పొరేషన్ పదవి
- తిరుపతిలో చిరంజీవి బస చేసిన హోటల్‌పై జగన్‌రెడ్డి బంధువు దాడి
- కోనసీమ, విశాఖ, చిత్తూరులలో కాపు, బలిజ యువకులపై అక్రమ కేసులు, దాడులు
- స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి సాంప్రదాయబద్ధంగా బలిజలకు కేటాయిస్తున్న రాజంపేట ఎంపీ సీటు పీకి మిథున్‌రెడ్డికి కేటాయింపు
- మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడుపై బాంబు దాడి
- పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వ హననం
- రంగా హత్యతో టీడీపీకి సంబంధం లేదని రంగా కన్నకొడుకు వంగవీటి రాధ చెప్పినా కూడా టీడీపీపై నిందలు కులచిచ్చు కోసం కాదా?



## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమా సూటి ప్రశ్న

**అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 31:** టిడిపి, జనసేన కలిసి పోటీచేస్తే వైకాపా దివాలా తీస్తుందని జగన్ రెడ్డికి భయంపట్టుకుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. అందుకే తన తొత్తుల ద్వారా కులచిచ్చు పెట్టే కుట్ర చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌పై నిరాధార ఆరోపణలు చేయిస్తున్నారు. చంద్రబాబు కాపు, బలిజ బాంధవుడు, జగన్ రెడ్డి కాపు ద్రోహి అని దుయ్యబట్టారు. ఎస్.వి యూనివర్సిటీ విద్యార్థి నాయకునిగా ఉన్నపుడే చంద్రబాబు బలిజ సామాజికవర్గానికి చెందిన అంతరాజీ మోహన్‌ను యూనివర్సిటీ చైర్మన్ చేశారు. కాపు కార్పొరేషన్ పెట్టి తగుస్థాయిలో నిధులిచ్చారు. కాపులకు 5శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. కాపునేత రాజప్పను మొదటిసారి ఉపముఖ్యమంత్రిని చేసింది చంద్రబాబు మాత్రమే. కాపుల సంక్షేమానికి చంద్రన్న అన్నివిధాలా మంచే చేశారు.

జగన్ కుటుంబం కాపులకు ద్రోహం చేసింది. 5శాతం రిజర్వేషన్ రద్దుచేసింది. మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడుపై బాంబుదాడి చేశారు. చిత్తూరు మాజీమేయర్ హేమలతను కారుతో తొక్కించారు. వైఎస్ కుటుంబం రాజకీయాల్లో రాకముందు పులివెందుల సర్పంచ్‌గా బలిజలు ఉండేవారు. జగన్‌రెడ్డి కుటుంబం వల్ల పులివెందుల టౌన్‌లో మెజారిటీగా ఉన్న బలిజలను అణగదొక్కారు. అన్నివిధాలా కాపులు, బలిజలకు ద్రోహం చేసింది జగన్ రెడ్డి, ఆయన కుటుంబం మాత్రమే.

7లో

# మహాపురుషుడి మైలురాళ్లు



నందమూరి తారకరామారావుగారు

| | |
|---|---|
| నటించిన మొత్తం చిత్రాలు | - 304 |
| హిట్ చిత్రాలు | - 275 |
| 365 రోజుల చిత్రాలు | - 23 |
| 300 రోజుల చిత్రాలు | - 94 |
| 175 రోజుల చిత్రాలు | - 185 |
| 100 రోజుల చిత్రాలు | - 223 |
| 50 రోజుల చిత్రాలు | - 52 |

2వ రిలీజ్‌లో 100 రోజుల ఆడిన చిత్రాలు-28

ఇటువంటి విజయాలున్న నటుడు మరొకరు లేరని సగర్వంగా చెప్పొచ్చు. జోహార్ ఎన్.టి.ఆర్..!

- టి.డి జనార్ధన్

# మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ

## విశాఖపట్నంలో ఐఐఎం

దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ 241 ఎకరాలలో 2015లో నెలకొల్పారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్




ఇరుగు పొరుగును
మరవకుండానే మనవారికింత
మేలు చేయడం మన ధర్మం.
తెలుగుగంగ
మన మానవతా దృక్పథానికి
ప్రతిబింబం.
#100YearsOfNTR #NTRLivesOn


మైనారిటీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 08-02-2018
స్థలం : నెల్లూరు జిల్లా, హసనాపురం
హామీ : దుల్హన్ పథకం కింద రూ.లక్ష సాయం
117
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
నేడు
మూడున్నరేళ్ల నుంచి
అమలు చేయలేదు. ఇప్పుడు
కొత్తగా 10వ తరగతి పాస్
అంటూ అనేక నిబంధనలు
మైనారిటీలకు ధోకా ఇచ్చిన జగన్‌రెడ్డి

# కాపులకు చంద్రబాబు ఇచ్చిన రిజర్వేషన్‌ను రద్దుచేసిన జగన్

- కాపుల కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను రద్దు చేసిన జగన్
- మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప

పెద్దాపురం, అక్టోబరు 31(చైతన్యరథం): చంద్రబాబు అధికారంలోకి రాగానే కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారని, జగన్ అధికారంలోకి రాగానే దానిని రద్దు చేశారని మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప చెప్పారు. తెలుగుదేశం పార్టీ పెద్దాపురం నియోజకవర్గం కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా.... జగన్ పాదయాత్రలో కాపులను ఆదుకుంటామని చెప్పి హ్యాండ్ ఇచ్చారు. కాపులపై జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే కాపునేస్తంను ఎందుకు అమలుచేయలేదు? కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పించేందుకు సుప్రీం కోర్టు తీర్పును టీడీపీ పాటించింది. 2016 జనవరి 6న బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసి బీసీలను ఆదుకున్నాం. కాపు కార్పొరేషన్ ద్వారా రూ. 3,100 కోట్ల నిధులు కాపుల సంక్షేమం కోసం ఖర్చు చేశాం. కేంద్రం ప్రకటించిన ఈడబ్ల్యు ఎస్ రిజర్వేషన్లలో 5 శాతం రిజర్వేషన్ లను ఆర్థికంగా వెనుకబడిన కాపులకు కేటాయించే విధంగా చంద్రబాబు ఆధ్వర్యంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నాం. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం. 'వైఎస్సార్ కాపు నేస్తం' పేరుతో కాపు మహిళలకు ఏటా రూ.15 వేల చొప్పున అయిదేళ్లలో మొత్తం రూ.75 వేల ఆర్థిక సహాయం చేయనున్నట్లు జగన్ రెడ్డి ఆర్భాటంగా ప్రకటించారు.



2.35 లక్షల మహిళలకు సుమారు రూ.354 కోట్లు అందిన్తున్నట్లు జగన్మోహన్ రెడ్డి ప్రచారం చేసుకుంటున్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్రంలో కోటిన్నర మంది కాపు జనాభా ఉన్నట్లు పేర్కొన్న జగన్ రెడ్డి, కాపు నేస్తం పథకాన్ని మాత్రం 2.35లక్షల మందికి మాత్రమే పరిమితం చేసి కాపు మహిళలను వంచించారు. కాపులకు తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిన 5 శాతం రిజర్వేషన్లను రద్దు చేయడం ద్వారా విద్య, ఉద్యోగ రంగాల్లో అవకాశాలను దూరం చేశారు. ఇది కాపుల గొంతు కోయడమే. కాపు రైతులకు రైతు భరోసాను దూరం చేయడం కాపు ద్రోహం కాదా? బీసీల్లోని ఏ ఒక్కరికి నష్టం జరగకుండా కొత్తగా "ఎఫ్" కేటగిరిని చేర్చి కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాం. కాపులకు శాశ్వత ప్రయోజనం కలిగించాలనే లక్ష్యంతో ఎన్నికల హామీల్లో భాగంగా కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. కాపు కార్పొరేషన్ ద్వారా రూ.3,100 కోట్ల నిధులు కాపుల సంక్షేమం కోసం ఖర్చు చేశాం. ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం ద్వారా 4,528 మంది కాపు విద్యార్థులకు లబ్ధి, ఎన్టీఆర్ ఉన్నత విద్యా పథకం ద్వారా రూ.28.26 కోట్లతో 1,413 మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చాం. ఉప ముఖ్యమంత్రి పదవిని కాపు నాయకునికి ఇచ్చాం. ప్రతి జిల్లాలో రూ.5 కోట్ల వ్యయంతో కాపు భవన్ నిర్మించాం.

### కాపుల రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం

మేనిఫెస్టోలో ఇచ్చిన హామీకి కట్టుబడి కాపులకు రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం. కాపులకు రిజర్వేషన్ అంశాన్ని పార్లమెంటు సాక్షిగా మోడీని ప్రశ్నించాల్సి వస్తుందన్న భయంతో వైసీపీ ఎంపీలు దొంగ రాజీనామాలు చేశారు. జగన్మోహన్ రెడ్డి కాపు రిజర్వేషన్ కేంద్రం పరిధిలోనిదంటూ చేతులెత్తేసి, అధికారంలోకి వచ్చీ రాగానే తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిన 5 శాతం రిజర్వేషన్‌ను కూడా రద్దు చేశారు. ఇచ్చిన రిజర్వేషన్‌ను ఎత్తేసి, కాపుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామంటూ అబద్ధాలు చెబుతూ కాపు సామాజిక వర్గం మొత్తాన్ని మోసం చేస్తున్నారు. అసలు కాపులకు తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్‌ను ఎత్తివేయడానికి ఇంత వరకు స్పష్టమైన కారణాన్ని చెప్పలేదు. రిజర్వేషన్ కల్పించడాన్నే తప్పుబట్టడం కాపు సామాజిక వర్గానికి ద్రోహం చేయడమేనని నిమ్మకాయల చినరాజప్ప చెప్పారు.

# తమ వర్గానికే అన్యాయం చేస్తున్న కాపు మంత్రులు



- కాపులకు వైసీపీ న్యాయం చేయడం ఓ భ్రమ
- టీడీపీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు

అమరావతి, అక్టోబరు 31(చైతన్యరథం): కొంతమంది మంత్రులు కాపు నేతలుగా చెప్పుకుంటూ కాపులకు అన్యాయం చేస్తున్నారని టీడీపీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... రాజమండ్రిలో ప్రసంగించిన నాయకులు కాపు కులానికి చెందిన వారే కాదు. వారు మేకవన్నెపులులు. టీడీపీ నేతలు కాపు కులానికి ఏమీ చేయలేదని చెప్పడం శుద్ధ అబద్ధం. కాపులను నయవంచన చేసిన ద్రోహి జగన్ రెడ్డి అనేది నగ్నసత్యం. అంబటి రాంబాబుతో సహా మాట్లాడిన ఇతరులు కాపు కుల ప్రతినిధులు కాదు. మీ బాబాయి కేసులోనే మీరు బయటపడలేకున్నారు. 30 ఏళ్ల క్రితం జరిగిన మర్డర్ కేసు గురించి మాట్లాడడం మంచిదికాదు. తెలుగుదేశం కల్పించిన రిజర్వేషన్ ను వైసీపీ ప్రభుత్వం ఎత్తేసింది. టీడీపీ పెట్టిన రిజర్వేషన్‌ను తప్పుపట్టడం కాపు సామాజికవర్గానికి ద్రోహం చేయడమే.

### కాపులకు వైసీపీ న్యాయం చేయడం ఓ భ్రమ

కాపులకు వైసీపీ న్యాయం చేసిందని, చేస్తుందని చెప్పడం ఓ భ్రమ. ఏటా రూ.2 వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని కాకమ్మ కబుర్లు చెబుతున్నారు. కాపు నేస్తం పథకం ద్వారా 45 ఏళ్లు నిండిన కాపు మహిళలకు యేటా రూ.15 వేలు అందిస్తామని ఊరదిస్తున్నారు. ఐదేళ్లలో రూ. 75 వేల సాయం చేస్తామని ఉత్తుత్తి మాటలు చెబుతున్నారు. కాపు, బలిజ, వంటరి, తెలగ కులాలకు రిజర్వేషన్లు కల్పిస్తామని వైఎస్ రెండు సార్లు మేనిఫెస్టోలో హామీ ఇచ్చి మోసం చేశారు. టీడీపీ కాపు సంక్షేమానికి మొదటి నుంచి కట్టుబడి పనిచేసింది. 2014 మార్చిలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం భారత దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ఒక సామాజిక వర్గానికి బీసీ స్టేటస్ కల్పించాలంటే ముందుగా ఆ రాష్ట్రం ఆ స్టేటస్ కల్పించాలి. ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం ద్వారా రూ.4,528 మంది కాపు విద్యార్థులకు లబ్ధి చేకూర్చాం. ఎన్టీ ఆర్ విద్యా పథకం ద్వారా రూ.28.26 కోట్లతో 1413 మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చాం. ఉప ముఖ్యమంత్రి పదవిని కాపు నాయకులకు ఇచ్చాం.

### ప్రతి జిల్లాలో కాపు భవన్‌లు నిర్మించాం

ప్రతి జిల్లాలో కాపు భవన్‌లు నిర్మించాం. ఒక్కొక్క భవనానికి రూ. 5 కోట్లు కేటాయించాం. కాపులకు రిజర్వేషన్ అంశాన్ని పార్లమెంట్ సాక్షిగా మోడీని ప్రశ్నించాల్సి వస్తుందన్న భయంతో వైసీపీ ఎంపీలు దొంగ రాజీనామాలు చేశారు. జగన్ కాపు రిజర్వేషన్ కేంద్రం పరిధిలోనిది అంటూ చేతులెత్తేసి అధికారంలోకి వచ్చీ రాగానే టీడీపీ కల్పించిన 5 శాతం రిజర్వేషన్ ను కూడా రద్దు చేశారు. కాపులకు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కల్పించిన రిజర్వేషన్లను వైసీపీ ఎత్తివేసింది. అందుకు ఇంతవరకు సరైన కారణం చెప్పలేదు. పైగా టీడీపీ కల్పించిన రిజర్వేషన్లను తప్పు పట్టడం కాపు సామాజిక వర్గాని ద్రోహం చేయడమేనని పర్చూరి అశోక్ బాబు చెప్పారు.

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా 160సీట్లతో టిడిపికి అధికారం!



- రాష్ట్రంలో మరో పార్టీ లేకుండా చేసేందుకు జగన్ కుట్ర
- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజం
- వైసిపి నేతలకు జనం ముందుకొచ్చే దమ్ములేదు: రామ్మోహన్నాయుడు

టెక్కలి (చైతన్యరథం), అక్టోబర్ 31: ఎపిలో వైసిపి తప్ప మరోపార్టీ లేకుండా చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. టెక్కలిలోని టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సిఎం జగన్ కు అభివృద్ధి చేతగాక తమపై ఎదురుదాడికి దిగుతున్నారని అన్నారు. విశాఖలో వారు చేస్తున్న భూకబ్జాలు కప్పిపుచ్చుకునేందుకే ఉత్తరాంధ్రపై ప్రేమ ఒలక బోస్తున్నారన్నారు. అమరావతి రాజధాని 5కోట్లమంది ఆంధ్రులు నిర్ణయించారని తెలిపారు. ఈరోజు అమరావతికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న మంత్రులు గుండెలపై చేయివేసుకొని ఎన్నికలముందు అమరావతి రాజధానికి మద్దతు తెలిపారో, లేదో చెప్పాలని అన్నారు. తెలుగుదేశం పార్టీపైన, తమ అధినేతలపైన కుక్కలు చాలా మొరుగుతాయ్, సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా 160స్థానాలతో పార్టీ విజయదుందుభి మోగించడం ఖాయమని అన్నారు. శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... సిఎంది క్రిమినల్ మైండ్ అని, ప్రాంతాలు, కులాలు, మతాలమధ్య గొడవపెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు విశాఖపట్నాన్ని ఆర్థిక రాజధానిగా మారిస్తే సిఎం జగన్ గంజాయి కేంద్రంగా మార్చారని దుయ్యబట్టారు. ప్రజావ్యతిరేకతకు భయపడి ఆయన ఇంటినుంచి బయటకు రావడం లేదన్నారు. విశాఖను భూకబ్జాలకు నిలయంగా మార్చి మాపై తిట్లపురాణం లంకించుకుంటున్నారని తెలిపారు. తమపై ఆరోపణలు చేస్తున్న వారి గురించి మాట్లాడితే మా స్థాయి తగ్గిపోతుందన్నారు. రాష్ట్రంలో ఈరోజు ఏ ఒక్క వైసిపి నాయకుడు కూడా ధైర్యంగా ప్రజలముందుకు వచ్చే పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి సిబిఐ కేసుల్లో ఎప్పుడు జైలుకు వెళ్లాల్సి వస్తుందోనని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని రామ్మోహన్ నాయుడు ఎద్దేవా చేశారు.

# బిసిల సదస్సులో విజయసాయి, సజ్జలకేం పని?



- సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛకూడా బిసిలకు లేదా?
- టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు కొల్లు రవీంద్ర ధ్వజం
- జగన్ జమానాలో రెడ్లదే రాజ్యం: అయ్యన్నపాత్రుడు
- పదవికోసం బిసిలను తాకట్టుపెట్టిన కృష్ణయ్య: బండారు

విశాఖపట్నం (చైతన్యరథం), అక్టోబర్ 31: మూడున్నర సంవత్సరాల తర్వాత బిసి ప్రతినిధులతో సమ్మేళనం పేరిట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఒక సమావేశం నిర్వహించింది... ఆ సమావేశంలో విజయసాయి రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి అన్నీ తామై వ్యవహరించారు...బిసిల సమావేశంలో వారి సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ కూడా ఇవ్వరా అని టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. విశాఖలో జరిగిన టిడిపి ఉత్తరాంధ్ర బిసి నేతల సమావేశానికి రవీంద్ర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టిడిపి హయాంలో బిసిలకు ఆర్థిక, రెవిన్యూ, ఆర్ అండ్ బి వంటి కీలకశాఖలను బిసిలకు ఇచ్చారు. వైసిపి ఈరోజు బిసిలపై కపటప్రేమ కురిపిస్తోంది. బిసిలకు టిడిపి ఎప్పుడో పెద్దపీట వేసింది. ఈరోజు మంత్రులు ఎవరికైనా శాఖలపై పట్టుందా? బిసి మంత్రులను వారి విధులను చేసుకోనిస్తున్నారా అని రవీంద్ర ప్రశ్నించారు. నామినేటెడ్ పోస్టుల్లో సింహభాగం వారి సామాజికవర్గానికే ఇచ్చుకున్నారు. టిడిపి హయాంలో సుధాకర్ యాదవ్ కు టిటిడి చైర్మన్ పదవి, కృష్ణయ్యయాదవ్ కు ఎపిపిఎస్సి ఇచ్చాం. మెజారిటీ యూనివర్సిటీల విసి పోస్టులను కూడా బిసిలకే ఇచ్చాం. జగన్మోహన్ రెడ్డి మాత్రం సొంత సామాజిక వర్గానికి ఇచ్చుకున్నారు. తాడు బొంగరం లేని కార్పొరేషన్ పోస్టులను బిసిలకు ఇచ్చారు. ఆయా కార్పొరేషన్లకు కార్యాలయాలుగానీ, కనీసం కుర్చీలుకూడా లేవు. అలంకారప్రాయమైన ఆ పదవులు దేనికి? బిసిలు వీటిగురించి అడుగుతున్నారనే చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని రవీంద్ర దుయ్యబట్టారు.

**రాష్ట్రంలో రెడ్లదే హవా: అయ్యన్నపాత్రుడు**

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెడ్లదే హవా కొనసాగుతోందని మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు దుయ్యబట్టారు. టిటిడి బోర్డుతో సహా అన్ని పదవుల్లో వారిదే అగ్రస్థానమని అన్నారు. మొన్నటి వరకు ఉత్తరాంధ్ర సామంత రాజుగా విజయ సాయిరెడ్డి ఉండగా, ఇప్పుడు ఆయన స్థానంలో సుబ్బారెడ్డి వచ్చారని అన్నారు. బిసిలను అణగదొక్కడానికి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తున్నారని అన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. టిడిపి హయాంలో పెట్టిన పథకాలను, కేటాయించిన నిధులను దారి మళ్లించారన్నారు. బిసిలకు ఉద్దేశించిన వివిధ పథకాల సబ్సిడీలను ఎత్తివేసి తీరని అన్యాయం చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలవకపోతే జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో బిసిలను బతకనీయరని ఆందోళన వ్యక్తంచేశారు. చంద్రబాబును సిఎం చేయడానికి కార్యకర్తలంతా సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి ని గెలిపించి సత్తా చాటాలను అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు.

**పదవికోసం బిసిల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టిన కృష్ణయ్య: బండారు**

మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ బిసి నేత ఆర్.కృష్ణయ్య తన పదవికోసం యావత్ బిసిల ఆత్మగౌరవాన్ని జగన్ రెడ్డి పాదాల చెంత తాకట్టుపెట్టారని దుయ్యబట్టారు. కృష్ణయ్య టిడిపిలో ఉన్నప్పుడే ఆయన అవకాశవాద వైఖరి గురించి చంద్రబాబుకు తెలియజేసి పార్టీనుంచి తొలగించాలని కోరామని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రులకు అన్యాయం జరిగినా మాట్లాడలేదన్నారు. బిసి సీనియర్ ఎర్రంనాయుడును కేంద్రమంత్రిని చేసిన ఘనత టిడిపిదేనని, టీడీపీ హయాంలో బిసిలు అభివృద్ధి చెందారన్నారు. జ్యోతిరావు పూలేని ఆదర్శంగా తీసుకున్న వ్యక్తి ఎన్టీఆర్. బీసీలకు ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను చంద్రబాబు ప్రవేశపెట్టారన్నారని సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. ఈ సమావేశంలో విశాఖ పార్లమెంటు టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జున, విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు, ఎంపీ అభ్యర్థి ఎం శ్రీ భరత్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, అనకాపల్లి ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, నియోజవర్గ ఇంచార్జ్ లు కోళ్ల లలిత కుమారి, పీల గోవింద సత్యనారాయణ, కోరాడ రాజబాబు, పి వి జి కుమార్, బత్తుల తాతయ్య బాబు, పీలా శ్రీనివాసరావు, చిక్కాల విజయ్, మాజీ ఎమ్మెల్సీ ద్వారపూడి జగదీశ్వరరావు, బీసీ నాయకులు తమ్మిన విజయ్ కుమార్, రాజమండ్రి నారాయణ, అనసూరి మధు, ఎమ్మెల్సీ అభ్యర్థి గాదు చిన్నికుమారి లక్ష్మి, రాష్ట్ర పార్టీ నాయకులు కోళ్ల రాంప్రసాద్, బండారు అప్పల నాయుడు, గంటా నూకరాజు, దూళి రంగనాయకులు, లోడగలకృష్ణ, మల్ల సురేంద్ర, మొల్లి లక్షణ, గొల్లంగి ఆనందబాబు, గొలగాని సన్యాసిరావు, త్రినాధరావు, బొట్టా పరదేశి యాదవ్, బైరెడ్డి పోతన రెడ్డి, గొలగాని పోలారావ్, మద్దిల రాజశేఖర్, సర్వసిద్ధి అనంతలక్ష్మి, ఒలిసెట్టి తాతాజీ, అధిక సంఖ్యలో బిసి నాయకులు పాల్గొన్నారు.

# రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డి : కాల్వ శ్రీనివాసులు

- ప్రాంతీయ చిచ్చుతో చలికాచుకోవాలనుకుంటున్న వైసీపీ నేతలు
- మేధావుల ముసుగులో జగన్ జీతగాళ్లు
- జేఏసీ ముసుగులోని రాజకీయ కుట్రలను భగ్నం చేయాలి
- అధికారంలో ఉన్నవారు ఆందోళన చేయడం ఏమిటి?
- సీమను అభివృద్ధి చేయవద్దని ఎవరూ చెప్పలేదు
- మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు



అమరావతి, అక్టోబరు 31(చైతన్యరథం): ప్రాంతీయ చిచ్చుతో చలికాచుకోవాలని వైసీపీ నాయకుల పన్నాగాలను ప్రజలు గ్రహించాలని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు కోరారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యధాతథంగా.... రాష్ట్రంలో వైసీపీ వికృత రాజకీయ క్రీడలకు అంతులేకుండాపోతోంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయమని, అన్ని వర్గాల ప్రజలను ఆదుకొమ్మని, అత్యంత వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్రలకు పెద్దపీట వేయమని ఎన్నికల్లో ప్రజలు తీర్పు చెబితే, ఈ మూడున్నర సంవత్సరాలుగా ఎక్కడా అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఆగిపోయాయి. ఉత్తరాంధ్రలో వైసీపీ నాయకులు విభజన రాజకీయాలు చేస్తున్నారు. అధికారంలో ఉండేవారే ఆందోళనలు చేస్తున్నారు. అధికారంలో ఉండేవారే ఆందోళన చేయడమంటే దొంగే దొంగ.. దొంగ అని అరిచినట్లు అవుతుంది. రాష్ట్రాన్ని పరిపాలించమని అధికారాలు, అవకాశమిస్తే ఆ అవకాశాలను స్వార్థానికి మార్చుకున్నారు. తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అధికారంలో ఉండి రాయలసీమకు అన్యాయం జరిగిందని ర్యాలీ చేయడం, ఆక్రోశాన్ని వెళ్లగక్కడం జరుగుతోంది. 1937లో శ్రీ బాగ్ ఒడంబడిక అమలు జరగడంలేదని గగ్గోలు పెడుతున్నారు. ఈ ఒప్పందంలోని అంశాలను అమలు చేయొద్దని ఎవరూ అనలేదు. ఎవరు అభివృద్ధి నిరోధకులుగా మారారో ప్రజలు గ్రహిస్తున్నారు. టీడీపీ హయాంలో రాయలసీమకు న్యాయం చేశాం. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వానికి రాయలసీమను అభివృద్ధి చేయొద్దని ఎవరూ చెప్పలేదు. సామాజిక పెద్దలే ప్రభుత్వ స్థానాల్లో ఉండి రాయలసీమ పట్ల హీనంగా వ్యవహించారు. అధికారం వైసీపీ చేతుల్లోనే ఉంది. అభివృద్ధి చేయాల్సింది మీరు. దాన్ని విస్మరించి కొత్తగా ప్రాంతీయ విబేధాలు, విద్వేషాలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారు.

**మేధావుల ముసుగులో జగన్ జీతగాళ్లు**

మేధావుల ముసుగులో జగన్ జీతగాళ్లు ఉన్నారు. సీఎం రాయలసీమ వాసిగా ఉండి ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రాజెక్టుల పనులు పడకేశాయి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే అభివృద్ధి జరగదు అనే విషయం వైసీపీ నాయకులకు తెలియదా? రాయలసీమను అభివృద్ధి విషయం ఎమ్మెల్యేలు జగన్ ను ఎందుకు అడగలేదు. రాయలసీమ మొత్తం మీ ఆధిపత్యంలోనే నడుస్తోంది. కడపలో గడికోట శ్రీకాంత్ రెడ్డి, అనంతపురంలో వెంకటరామిరెడ్డిలు ప్రెస్ మీట్ లు పెట్టి మాట్లాడుతారే, జగన్ ను ఎందుకు అడగరు? అభివృద్ధి వికేంద్రీకరణను కోరుకునే వ్యక్తి చంద్రబాబు. ఆ వికేంద్రీకరణలో అభివృద్ధి ఉండాలి. రాయలసీమ ప్రాజెక్టులకు 5 సంవత్సరాల్లో చంద్రబాబు రూ. 10,747 కోట్లు ఖర్చు చేశారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరవాత రూ. 2,700 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రాయలసీమ గొంతు కోశారు. రాజకీయ ప్రయోజనాలు, ఆర్థిక అవసరాల కోసం జగన్ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారు. కేసీఆర్‌తో అంటకాగుతూ రాయలసీమకు తీరని ఇబ్బందులు సృష్టించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి వచ్చే కోట్ల రూపాయల ఆదాయం కోసం రాయలసీమ భవిష్యత్తును తాకట్టు పెట్టారు. చెట్టు పేరు చెప్పి కాయలమ్ముకునే రకం వైసీపీది. గంపగుత్తగా ఓట్లేసి గెలిపిస్తే వారి మనోభావాల్ని దెబ్బతీస్తున్నారు. తాత, తండ్రులు అనేక దశాబ్దాలుగా రాయలసీమ పేదరికాన్ని, వెనుకబాటుతనాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేశారు. జగన్ కూడా అదే పద్ధతిని అవలంబిస్తున్నారు. రాయలసీమ గొంతు కోస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడక పూర్వం ప్రజల్లో అక్షరాస్యత తక్కువగా ఉండేది. కమ్యూనిస్టు పార్టీల పట్ల మొగ్గు చూపేవారు. ఎన్టీరామారావు తెలుగుదేశం పార్టీ పెట్టినప్పటి నుంచి ప్రజలు ఆలోచన చేస్తున్నారు. రాయలసీమకు మీరెంత ఖర్చు పెట్టారో, మేమెంత ఖర్చు పెట్టామో శ్వేతపత్రం విడుదల చేయాలి.

**రాయలసీమ ద్రోహి జగన్**

టీడీపీ హయాంలో హంద్రీనీవాకు రూ. 5 వేల కోట్లు ఖర్చు పెట్టాం. ప్రస్తుత ప్రభుత్వం దాన్ని పూర్తి చేయడానికి పూనుకోవడంలేదు. ప్రజల హక్కులను కాలరాస్తున్నారు. రాయలసీమ అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు. జగన్ ను ప్రజలు రాయలసీమ ద్రోహిగా చూడాలి. మూడు రాజధానుల కోసం రాయలసీమను ఎరగా, బూచిగా చూపుతున్నారు. దీన్ని అందరూ నిలదీయాలి, ప్రశ్నించాలి. కుహనా మేధావులు, వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు ఎవరు కూడా రాయలసీమ ప్రయోజనాలను కాపాడలేరు. రాయలసీమకు న్యాయం జరిపించలేరు. అది చంద్రబాబునాయుడుతోనే సాధ్యం. రాయలసీమ ఒక హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చెందడానికి బిందు సేద్యాన్ని ప్రోత్సహించాలి. రాయితీతో కూడిన బిందు సేద్య పరికరాల సరఫరాను మూడేళ్లుగా ఆపేశారు. గతంలో టీడీపీ ప్రవేశపెట్టిన పథకాలను వైసీపీ అమలుపరచడంలేదు. రాయలసీమ దుర్భిక్ష నివారణా పథకం ఏమైందో తెలపాలి. దానికి కోటి రూపాయలైనా ఖర్చు చేశారా? వైసీపీ పాపాలవల్ల, స్వార్థ చింతన వల్ల రాయలసీమ ఎంత నష్టపోయిందో మేం ప్రజలకు తెలియజేస్తాం. అన్ని వర్గాల ప్రజలను సమాయత్తం చేస్తాం. పురుషోత్తమరెడ్డి లాంటి కొంతమంది కుహనా మేధావులు, జగన్ జీతగాళ్లు వైసీపీ పంచన చేరి సాగిస్తున్న దుర్మార్గాలను ప్రజల్లో ఎండగడతాం. వీళ్ల కుట్రలను బద్దలు కొడదాం... జగన్‌కు బుద్దిచెబుదాం. జేఏసీ ముసుగులో వైసీపీ నాయకులు సాగిస్తున్న దుర్మార్గాల విషయంలో రాయలసీమ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాల్వ శ్రీనివాసులు సూచించారు.

# కాపుల అణచివేతే లక్ష్యంగా జగన్‌రెడ్డి పాలన

- గొంతు కోసిన జగన్‌కే ఊడిగం చేస్తున్న వైసీపీ కాపు నేతలు
- మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు



అమరావతి, అక్టోబరు 31(చైతన్యరథం): అధికారంలోకి వచ్చిన నాటి నుండి కాపుల్ని అణచివేయడమే లక్ష్యంగా అడుగులు వేసిన జగన్ రెడ్డికి వైసీపీలోని కాపు నేతలు ఊడిగం చేయడం సిగ్గుచేటని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు మండిపడ్డారు. మూడున్నరేళ్ల పాలనలో కాపుల కోసం జగన్ రెడ్డి ఏం చేశారో చెప్పే ధైర్యముందా అని సోమవారం ఒక ప్రకటనలో ఆయన ప్రశ్నించారు. ఆయన ప్రకటన యథాతథంగా... వంగవీటి రంగాను హత్య చేయడం తప్పు లేదని వ్యాఖ్యలు చేసిన గౌతంరెడ్డికి ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పోస్టింగ్ ఇచ్చారు. రంగా హత్య కేసులో దేవినేని నెహ్రూకు సంబంధం ఉందని చెప్పి ఆయన కొడుకు దేవినేని అవినాష్‌ను పార్టీలో చేర్చుకున్నారు. స్వాతంత్ర్యానికి ముందు నుంచి రాజంపేట ఎంపీ టికెట్‌ను బలిజలకు ఇస్తే, జగన్‌రెడ్డి వచ్చిన తర్వాత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ చెంగల్రాయుడిపై బాంబు దాడులు చేయించారు. కోనసీమ, విశాఖ, చిత్తూరు జిల్లాలలో కాపులు, బలిజలపై అక్రమ కేసులు పెట్టించి వేధించారు. తిరుపతిలో చిరంజీవి బస చేసిన హోటల్ పై దాడి చేయించారు. తునిలో రైలు దగ్ధం చేసి, కాపు యువతను ఇరికించారు. ఇన్ని రకాలుగా కాపుల్ని అవమానించిన జగన్ రెడ్డికి వైసీపీలో ఉన్న కాపు నేతలు సన్మానాలు చేయడం ఊడిగం చేయడమే. చంద్రబాబు నాయుడు విద్య, ఉద్యోగాల్లో కాపులకిచ్చిన 5 శాతం రిజర్వేషన్లు జగన రెడ్డి ఎత్తేస్తే నోరెత్తలేదు. చంద్రబాబు హయాంలో కాపుల్లోని పేద విద్యార్థులకు విదేశీ విద్య అందిస్తే, జగన్ రెడ్డి మొత్తాన్ని నాశనం చేశాడు. కాపు కార్పొరేషన్ ద్వారా ఐదేళ్లలో చంద్రబాబు రూ. 3వేల కోట్లు రుణాలుగా అందిస్తే, జగన్ రెడ్డి మొత్తం వ్యవస్థను నిలిపివేశాడు. యువతకు స్వయం ఉపాధిని దూరం చేశాడు. ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్రలు చేస్తున్నాడు. అలాంటి దుర్మార్గమైన జగన్ రెడ్డిని వైసీపీలోని కాపు నేతలు వెనకేసుకురావడం, పొగడ్తలతో ముంచెత్తడం సిగ్గుచేటు. ఇప్పటికైనా వైసీపీలోని కాపు నేతలు కళ్లు తెరవండి. తడిగుడ్డతో కాపుల గొంతు కోస్తున్న జగన్ రెడ్డి. తాడేపల్లి కొంప పునాదులు బద్దలయ్యేలా కాపులకు ద్రోహం చేసిన జగన్‌రెడ్డిని నిలదీద్దాం అని కిమిడి కళా వెంకట్రావు పేర్కొన్నారు.

# ప్రాంతీయ ద్వేషాలు రెచ్చగొడుతున్న వైసీపీ నేతలు

- మూడు ముక్కలు వికేంద్రీకరణ కాదు
- కేంద్రం మెడలు వంచుతానని తానే వంగిపోయిన జగన్
- టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు



అమరావతి, అక్టోబరు 31(చైతన్యరథం): వైసీపీ నాయకులు రాయలసీమకు న్యాయ రాజధాని అంటూ ప్రాంతీయ ద్వేషాలను రెచ్చగొడుతున్నారని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా.... వైసీపీ వారు ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారు. పంచాయితీలు, పురపాలక సంస్థలకు కేంద్రం పంపిన రూ. 12 వేల కోట్లను దారి మళ్లించారు. గెలిచిన సర్పంచులు, చైర్మన్ లను బిచ్చగాళ్లను చేశారు. రూ.37 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి వికేంద్రీకరణ, సామాజిక న్యాయం పై గొడ్డలి వేటు వేశారు. టీడీపీ హయాంలో గాలేరు-నగరికి చంద్రబాబు రూ.2, 323 కోట్లు ఖర్చు చేయగా, జగన్ రెడ్డి ఖర్చు చేసింది రూ.795 కోట్లు మాత్రమే. హంద్రీ-నీవాకు చంద్రన్న రూ.4,182 కోట్లు ఖర్చు చేయగా, జగన్ రెడ్డి ఖర్చు చేసింది రూ.504 కోట్లు మాత్రమే. ఇతర ప్రాజెక్టుల తీరు కూడా ఇదేవిధంగా ఉంది. జగన్ రెడ్డి తను చేసిన ద్రోహాన్ని కప్పి పెట్టుకోవడానికి రాయలసీమ లిఫ్టు పేరుతో జగన్నాటకం ఆడి కృష్ణ, గోదావరి జలాలను కేంద్రానికి ధారాదత్తం చేశారు. ఈ విద్రోహాల నుంచి, బాబాయి గొడ్డలి వేటు నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి మూడు ముక్కల రాజధాని పేరుతో ప్రాంతీయ, కుల చిచ్చుకు తెరలేపారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి తండ్రి 2002లో చంద్రన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా చిన్నారెడ్డి ద్వారా తెలంగాణ చిచ్చు పెట్టారు. తెలుగు జాతిని రెండు ముక్కలు కావడానికి పురుడు పోశారు. దీనివల్ల రెండు తెలుగు రాష్ట్రాలు ఢిల్లీలో విలువ కోల్పోయాయి.

### కేంద్రం మెడలు వంచుతానని తానే వంగిపోయిన జగన్

ప్రత్యేక హోదా కోసం 25 మంది ఎంపీలను ఇస్తే ఢిల్లీ మెడలు వంచుతానన్న జగన్ రెడ్డి 31 మంది ఎంపీలు ఉన్నా తానే వంగిపోయాడు. విభజన చట్టం హక్కులు తాకట్టు పెట్టారు. రాజకీయ స్వార్థం కోసం ఈ చిన్న రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేయడం తెలుగు జాతికి ద్రోహం చేయడం కాదా? నిజమైన వికేంద్రీకరణ అంటే స్థానిక సంస్థలకు విధులు, నిధులు బదిలీ చేయడం. కర్నూలుకు హైకోర్టు పేరుతో ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. హైకోర్టు తేదలచుకుంటే 31 మంది ఎంపీల బలంతో ప్రధానిని, సుప్రీంకోర్టు, హైకోర్టును ఒప్పించాలి గానీ ఇక్కడ చిచ్చు పెడితే వచ్చేది ఏముంది? ఇది ప్రజల్ని మరోసారి మోసం చేయడం కాదా? అమరావతి నిర్మాణానికి లక్షల కోట్లు ప్రభుత్వ ధనం ఖర్చు చేస్తే ఇతర ప్రాంతాలు నష్టపోతాయని వైసీపీ చేస్తున్న ప్రచారం పచ్చి అబద్ధం. రైతులిచ్చిన మిగులు భూముల విలువ రెండు లక్షల కోట్లు. అందులో కొంత ఖర్చు చేసి అమరావతి నిర్మించి, మిగిలిన నిధుల్ని 175 నియోజకవర్గాల అభివృద్ధికి కేటాయిస్తారు. శివరామకృష్ణన్ కమిషన్ రిపోర్టుపైన కూడా వైసీపీ నేతలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టులో స్పష్టంగా అమరావతి ప్రాంతాన్నే ఏకైక రాజధానిగా సూచించారు. జగన్ రెడ్డి కూడా ఆనాడు అసెంబ్లీలో అమరావతినే ఏకైక రాజధానిగా సమర్థించారు. ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రాంతీయ, కుల చిచ్చు పెడుతూ చంద్రబాబుపైన, మీడియాపైన దుష్ప్రచారం చేస్తున్నారు. ఒకే రాజధాని ఉన్నచోటకు పెట్టుబడులు పోతాయి గానీ మూడుముక్కల చుట్టూ తిరిగే చోటకు పెట్టుబడులు రావు. ఇప్పుడు అదే జరుగుతోంది. పెట్టుబడులు ఆకర్షించకుండా అప్పులు పెంచితే వాటి వడ్డీలకు, పన్నులు, ధరల బాదుడే బాదుడు అవుతుంది.

### మూడు ముక్కలు వికేంద్రీకరణ కాదు

మూడు ముక్కలు వికేంద్రీకరణ కాదు, విచ్ఛిన్నవాదం మాత్రమే. పాలన కాదు అభివృద్ధి వికేంద్రీకరణ కావాలి. చంద్రబాబు ప్రభుత్వం మూడు మహానగరాలు, 13 అమృత సిటీలు, ప్రతి పంచాయతీ, ప్రతి పురపాలక సంస్థ అభివృద్ధికి విజన్ 2029 ఇచ్చారు. విభజన వల్ల రూ. 16 వేల కోట్లు లోటు ఉన్నా, జగన్ రెడ్డి కన్నా తక్కువ బడ్జెట్ ఉన్నా చంద్రన్న ఐదు ఏళ్ల పాలనలో రాయలసీమలో అనేక అభివృద్ధి పనులు చేశారు. అనంతపురం జిల్లా కు కియా పరిశ్రమ, సెంట్రల్ యూనివర్సిటీ, ఎయిమ్స్ అనుబంధ కేంద్రం, సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేశారు. పుట్టపర్తిలో విమానాల మరమ్మతుల కేంద్రం, కర్నూలు జిల్లాలో మచ్చుమర్రి ప్రారంభం, ఓర్వకల్లు సమీపంలో నూతన పారిశ్రామిక నగరం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కొలిమిగుండ్లలో సిమెంట్ ఉత్పత్తుల హబ్ ఏర్పాటు చేశాం. కర్నూలు జిల్లాలో 700 ఎకరాల్లో అల్ట్రా మెగా ఫుడ్ ప్రాసెసింగ్ పార్క్ ఏర్పాటుకు సన్నాహాలు చేశారు. కర్నూలులో విమానాశ్రయం, స్విమ్స్ తరహాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వంటివాటిని నిర్మించి స్మార్ట్ సిటీ, విత్తనోత్పత్తి కేంద్రం, ఉర్దూ యూనివర్శిటీ ఏర్పాటు, కడప జిల్లాలో శిధిలావస్థలో ఉన్న ఒంటిమిట్ట రాముడికి వైభోగం తీసుకొచ్చాం. రాష్ట్ర పండుగగా సీతారామ కల్యాణోత్సవాన్ని జరిపిస్తున్నాం. గండికోట అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాం. కడప దర్గాను అజ్మీర్ దర్గాకు తీసిపోకుండా అభివృద్ధి చేశాం. గండికోట పూర్తిచేసి పులివెందులకు నీటి సరఫరా చేశాం. రూ.477.19 కోట్లతో 1,421 చిన్న, మధ్యతరహా పరిశ్రమలను స్థాపించి 12,400 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. అనేక భారీ పరిశ్రమలు తెచ్చాం. రూ.5,858 కోట్ల పెట్టుబడితో 16 భారీ పరిశ్రమలు ఏర్పాటు చేశాం. 4,122 మందికి ఉద్యోగాలు ఇచ్చాం. మైలవరం, గాలివీడు దగ్గర రూ.7,500 కోట్లతో రెండు సోలార్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు చేశాం. రూ.20,000 కోట్లతో వివిధ ప్రాజెక్టులు ఏర్పాటుకు సన్నాహాలు చేశాం. 10,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. చిత్తూరు జిల్లాకు తిరుపతిలో అంతర్జాతీయ విమానాశ్రయం, రేణిగుంటలో సెల్ ఫోన్ పరిశ్రమల ఏర్పాటు, కుప్పంలో విమానాశ్రయం, ఐఐటి, అయిషర్, ట్రిపుల్ ఐటి ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం. టాటా కేన్సర్ ఇన్ స్టిట్యూట్ ఏర్పాటు, పద్మావతి మెడికల్ కాలేజి ఏర్పాటు, శ్రీసిటీలో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు... ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంత అవుతుంది. నాడు మిగులు జలాలు అవసరం లేదని రాజశేఖర్ రెడ్డి లెటర్ ఇచ్చారు. కృష్ణ, గోదావరిలపై తెలంగాణ ప్రభుత్వం అడ్డుకట్ట వేస్తే ఒక్కసారైనా వ్యతిరేకించారా? కాళేశ్వరం కోసం ఉద్యమం చేసి కాళేశ్వరం పూర్తయితే ప్రారంభోత్సవానికి వెళ్లారు. ఇలా ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారు. ఇవన్నీ మరచిపోయి న్యాయ రాజధాని గురించి మాట్లాడుతారా? మీవారి చేత ధర్నాలు చేయిస్తారా? ఇదెక్కడి న్యాయం? జగన్ చేస్తున్నది తప్పు. ఇలాంటి తత్వాలను అభివృద్ధి చేస్తే అవి మొదటికే మోసం వస్తుందనే విషయం జగన్ బత్యాల చెంగల్రాయుడు హితవుపలికారు.

# కాపు ద్రోహి జగన్‌రెడ్డి !

(మొదటి పేజీ అనంతరం )

వంగవీటి రంగాను హత్యచేయడం తప్పులేదని వ్యాఖ్యలు చేసిన గౌతంరెడ్డికి ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పోస్టింగ్ ఇచ్చింది జగన్ రెడ్డి కాదా? రంగా హత్యకేసులో దేవినేని నెహ్రూకి సంబంధం ఉందని చెప్పిన మీరు ఆయన కొడుకు దేవినేని అవినాష్ ను వైసిపిలో చేర్చుకున్నది నిజం కాదా? రంగా హత్య రెండు కుటుంబాల మధ్య జరిగిందే కానీ పార్టీలకు సంబంధం లేదని రంగా కన్నబిడ్డ వంగవీటి రాధా చెప్పిన మాట వాస్తవం కాదా? వంగవీటి రాధాను వాడుకుని వదిలేసింది జగన్ రెడ్డి కాదా? రాధాపై రెక్కీ నిర్వహించింది వైసిపి మూకలు కాదా, ఇందుకు సంబంధించి రాధా ఇచ్చిన ఫిర్యాదును వైసిపి బుట్టదాఖలు చేయలేదా? స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి రాజంపేట ఎంపి టిక్కెట్ బలిజలకు ఇస్తే జగన్ రెడ్డి వచ్చిన తర్వాత పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి ఇచ్చింది నిజం కాదా అని బోండా ఉమా ప్రశ్నించారు.

హరిరామజోగయ్యగారి మాటలను వక్రీకరించి వైకాపా నేతలు చంద్రబాబుపై అబద్ధాల ప్రచారం చేస్తున్నారు. జగన్‌రెడ్డి ముఠా అబద్ధాల పుట్ట. గొడ్డలి వేటును గుండెపోటుగా అబద్ధాల ప్రచారం చేశారు. నారా వారి రక్త చరిత్ర అని వచ్చి అబద్ధపు రాతలు సాక్షిలో రాశారు. పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని ఆనాడు నిందలు వేసి ఈనాడు లేదంటున్నారు. తమకు చెప్పుకోవడానికి చేసిందేమీ లేక ప్రాంతీయ కులచిచ్చుతో రాష్ట్రాన్ని కలుషితం చేస్తున్నారు. వైకాపా అబద్ధాలు నమ్మి మరోసారి మోసపోవడానికి కాపులు సిద్ధంగా లేరు.

# బీసీలను ముప్పు తిప్పలు పెడుతున్న జగన్‌రెడ్డి

- ఆర్.కృష్ణయ్య బీసీల ద్రోహి
- టీడీపీ ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు



అమరావతి, అక్టోబరు 31(చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డి బీసీలను మూడున్నరేళ్లుగా ముప్పుతిప్పలు పెడుతున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణా సంఘం చైర్మన్, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా.... జగన్ రెడ్డి బీసీలను ఉద్ధరించామనడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది. పైగా బీసీలను జగన్మోహన్ రెడ్డే కాపాడుతున్నట్లుగా బిల్డప్ ఇస్తున్నారు. అణగదొక్కేందుకు జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారు. మూడున్నరేళ్లుగా బీసీలను తీరని దగా చేస్తూ వస్తున్నారు. బీసీలను ఉద్ధరిస్తున్నట్లుగా కలరింగ్ ఇస్తున్నారే తప్ప చేసింది శూన్యం. ఎంపీ పదవి కోసం బీసీల ఆత్మాభిమానాన్ని జగన్ రెడ్డికి ఆర్.కృష్ణయ్య తాకట్టు పెట్టే కుట్ర జరుగుతోంది. బీసీ సబ్ ప్లాన్ నుంచి రూ.34 వేల కోట్లు దారిమళ్లిస్తే బీసీల నాయకుడని చెప్పుకునే ఆర్.కృష్ణయ్య ఎందుకు ప్రశ్నించలేదు? కృష్ణయ్య లాంటి బీసీ ద్రోహులకు పదవులిచ్చి బీసీల్ని శాసించాలనుకుంటున్నారు. ఉత్తరాంధ్రలో విజయసాయి రెడ్డి బీసీలను ఏ విధంగా అణగదొక్కుతున్నారో ప్రజలందరూ చూస్తున్నారు. చంద్రబాబు ఐదేళ్లలో 3.75 లక్షల మందికి రుణాలిచ్చారు. మూడున్నరేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎంతమందికి, ఎన్ని రుణా లిచ్చారో తెలపాలి. ఉత్తుత్తి కార్పొరేషన్లతో బీసీల ఉద్ధారణ అనడం సిగ్గుచేటు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దూరం చేశారు. దీన్ని బీసీ ఉద్ధారణ అంటే ప్రజలు నవ్వి పోదురుగాక. తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన విదేశీ విద్య, స్కిల్ డెవలప్ మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లను వైసీపీ ప్రభుత్వం ఎందుకు నిలిపేసిందో తెలపాలి. అనేకమంది బీసీలను హత్య చేస్తున్నా వైసీపీ బీసీ నాయకులెవరూ నోరెత్తడంలేదు. పైగా బీసీ మంత్రులకు సన్మానాలు.

### ఎంపీ సీటు ఇవ్వడానికి ఏపీలో బీసీ నాయకుడు లేడా?

రాజ్యసభ సీటు కోసం ఆర్.కృష్ణయ్య బీసీ జాతి హక్కుల్ని తాకట్టు పెట్టడం సిగ్గుచేటు. ఎంపీ సీటు ఇవ్వడానికి ఏపీలో ఒక్క బీసీ నాయకుడు కూడా లేడా? తెలంగాణ నాయకుడికి ఏపీలో రాజ్యసభ సీటా? ఇదెక్కడి అన్యాయం? రిజర్వేషన్లు రద్దు చేసి 16,800 మంది బీసీలకు పదవులకు దూరం చేశారు. ఉత్తరాంధ్రలో విజయ సాయిరెడ్డికి చెప్పకుండా బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఏ ఒక్క పనైనా చేయగలరా? చేసే ధైర్యముందా? తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీనవర్గాలకు రిజర్వేషన్లు కల్పించింది. రాజ్యాధికారాలు అందించింది. వారికి స్వయం ఉపాధి కల్పించింది. వారి ఆర్థిక ఎదుగుదలకు రుణాలందించింది. తెలుగుదేశం హయంలో 90 శాతం సబ్సిడీతో బీసీలకు వృత్తి పరికరాలను అందజేసి ఆదుకుంది. నేడు బీసీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారు. బీసీల్లో చీలిక తెచ్చి బలహీనపరచడానికి తెలంగాణ నుంచి కృష్ణయ్యను అరువుకు తెచ్చుకున్నారు. సొంత రాష్ట్రం తెలంగాణలో 26 కులాలను బీసీ జాబితా నుంచి తీసేస్తే నోరు మెదపని ఆర్.కృష్ణయ్య ఆంధ్రలో బీసీలను ఎలా ఉద్ధరిస్తారని అనుకుంటారు? వైసీపీ బీసీ నాయకులు రాష్ట్రంలోని బీసీ సమస్యల మీద మాట్లాడకుండా బీసీ సంఘాల నోరు మూయిస్తున్నారు. వైసీపీ బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు బీసీల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారు. 56 కార్పొరేషన్ల ద్వారా ఎంతమందికి ఉపాధి అవకాశాలు కల్పించారో శ్వేతపత్రం విడుదల చేయాలి. వైసీపీ బీసీ నాయకులు ఆత్మగౌరవంతో మాట్లాడాలి. బీసీ జాతి ఔన్నత్యాన్ని కాపాడాల్సిన బాధ్యత వైసీపీ బీసీ నాయకులపై ఉంది. బీసీల్ని వంచిస్తున్న జగన్ రెడ్డిని గద్దె దించాలి. బీసీలంతా ఏకమై గర్జించాలి. బీసీల్ని వంచించిన జగన్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని బచ్చుల అర్జునుడు పిలుపు ఇచ్చారు.

# రాప్తాడు నియోకవర్గంలో చురుగ్గా ఓటరు నమోదు



- పట్టభద్రుల ఓటరు నమోదును పరిశీలించిన పరిటాల సునీత
- ఓటరు నమోదులో మనం మొదటి స్థానంలో ఉండాలి
- కార్యకర్తలకు, నాయకులకు సునీత సూచన



రాప్తాడు (చైతన్యరథం), అక్టోబర్ 31: రాప్తాడు నియోజకవర్గంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ వేగంగా సాగుతోంది. మాజీ మంత్రి పరిటాల సునీత ఈ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. సోమవారం కూడా రామగిరి మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రామగిరి మండలంలోని పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. సోమవారం ఒక్క రోజే వంద మందికి పైగా పట్టభద్రుల ఓటు కోసం నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ మరికొన్ని రోజుల్లో రాయలసీమ పశ్చిమ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు.. ఎన్నికలు ముగిసే వరకు విశ్రమించకుండా పని చేయాలన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రాంగోపాల్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పై చదువుకున్న వారు, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంత ఆగ్రహంగా ఉన్నారో చెప్పే విధంగా విజయం ఉండాలన్నారు. మరోవైపు ఓటరు నమోదులో కూడా రామగిరి టాప్ లో ఉండేలా చూడాలన్నారు. పార్టీకార్యకర్తలు అన్ని గ్రామాల్లో పట్టభద్రులతో ఓటరు నమోదు చేయించాలన్నారు. ఇదే కార్యక్రమంలో ఇటీవల భారీ వర్షాలకు జరిగిన పంట నష్టం మీద మాజీ మంత్రి పరిటాల సునీత ఆరా తీశారు. అధికారులు అంచనా వేసిన నష్టానికి వాస్తవ పరిస్థితికి చాలా తేడా ఉందని పరిటాల సునీత దృష్టికి తీసుకొచ్చారు. రాప్తాడు నియోజకవర్గంలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం ఇవ్వాలని.. అధికారులు ఈ క్రాప్ ఆధారంగా పంట నష్టం అంచనా వేయాలని డిమాండ్ చేశారు.

### టీడీపీ నాయకులకు సునీత పరామర్శ

రామగిరి మండలం నసనకోట పంచాయతీ ముత్యాలంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ తెదేపా నాయకుడు, డీలర్ నారాయణప్ప మరియు నసనకోట గ్రామానికి చెందిన గోళ్ళ ముత్యాలప్ప గార్లు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న పరిటాల సునీత.. నేరుగా వారి ఇంటికి వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని.. ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

### ధర్మవరపు నాగేశ్వరరావు వర్ధంతికి హాజరు

మాజీ మంత్రి పరిటాల సునీత చిన్నాన్న ధర్మవరపు నాగేశ్వరరావు మూడవ వర్ధంతి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. వెంకటాపురంలోని ఆయన ఘాట్ వద్ద కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించారు. తనకు చిన్నాన్నతో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

# విద్యుత్ సంస్థలను నిర్వహించలేక ప్రజలపై 'ట్రూ అప్' భారం

- 2014-19ల మధ్య 'ట్రూ అప్' భారం మోపని చంద్రబాబు
- ఆ కాలానికి కూడా రూ. 3,013 కోట్లు బాదిన జగన్ రెడ్డి
- రైతు రుణమాఫీ సొమ్ము రూ.4,100 కోట్లను దొంగిలించిన దుర్మార్గుడు
- బొగ్గు గనిని ఏపీ జెన్-కోకు ఇవ్వకుండా అదానీకి కట్టబెట్టాడు
- బొగ్గు కొరతతో తగ్గిన జెన్-కో విద్యుత్ ఉత్పత్తి
- విద్యుత్ కొనుగోలు ధర రూ.4.31గా నిర్ణయిస్తే, రూ.15 కొనుగోలు
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్



అమరావతి, అక్టోబరు 31(చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం విద్యుత్ సంస్థలను సరిగా నిర్వహించలేక పోవడం ప్రజలపై ట్రూ అప్ భారం మోపిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా.... 2014-19 ల మధ్య 'ట్రూ అప్' భారాన్ని ప్రజలపై పడకుండా చంద్రబాబు జాగ్రత్తపడ్డారు. ఇప్పుడు జగన్‌రెడ్డి ఆ కాలానికి కూడా 'ట్రూ అప్' వసూలు చేస్తున్నారు. 2014-19 మధ్య కాలానికి జగన్ రెడ్డి 'ట్రూ అప్' పేరుతో రూ. 3,013 కోట్ల భారం మోపారు. మా పరిపాలన కాలానికి ప్రజలను దోచుకోవడానికి మాత్రం ట్రూ అప్ కావాలి, సహాయం చేయడానికి మాత్రం రైతు రుణమాఫీ వద్దా జగన్ రెడ్డి? 4వ విడత రైతు రుణమాఫీ కోసం జీవో నెం.38 ద్వారా మార్చి 2019న పీడీ ఖాతాలలో ఉంచిన రూ.4,100 కోట్లను సైతం దొంగిలించిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. ఏడాదికి ఐదు మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్న మధ్యప్రదేశ్ లోని ఏపీకి చెందిన సులియారీ బొగ్గు గనిని ఏపీ జెన్-కో కు ఇవ్వకుండా జగన్ రెడ్డి అదానీకి కట్టబెట్టాడు. బొగ్గు కొరతతో జెన్-కో సామర్థ్యానికి తగ్గట్టు విద్యుత్ ఉత్పత్తి చేయలేకపోయింది. బహిరంగ మార్కెట్ లో విద్యుత్ కొనుగోలు ధర సరాసరిన రూ.4.31గా నిర్ణయిస్తే, జగన్ రెడ్డి బహిరంగ మార్కెట్‌లో దాదాపు రూ.15 పెట్టి కొన్నారు. కృష్ణపట్నంలోని దామోదరం సంజీవయ్య థర్మల్ ప్లాంటు ప్రైవేటీకరణకు అత్యధిక బొగ్గు ధరలే కారణమైతే, మధ్యప్రదేశ్‌లో సొంత బొగ్గు గనిని అదానీలకు ఎందుకుదోచిపెట్టావ్ జగన్ రెడ్డి?

## రివర్స్‌లో వెళ్లి ట్రూ అప్ ఛార్జీలు

జగన్ రెడ్డి బాదుడే బాదుడు కార్యక్రమం నిర్విరామంగా ముందుకు సాగుతోంది. మరీ ముఖ్యంగా విద్యుత్ ఛార్జీలపై విపరీతంగా బాదుతున్నారు. చంద్రబాబు హయాంలో ప్రజలపై ఎలాంటి ఛార్జీల భారం మోపలేదు. ఒక్క నిమిషం కూడా కరెంట్ కోతలు లేవు. జగన్ రెడ్డి పాలనలో మొదటి నెల నుంచే ప్రజలపై భారాలు మోపుతున్నారు. ముఖ్యంగా విద్యుత్ ఛార్జీలు. ఇందులోనూ ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై పెనుభారం మోపుతున్నారు. విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన జగన్ రెడ్డి, విద్యుత్ ప్లాంట్లను సరిగా నిర్వహించకపోవడం, బొగ్గు కొనుగోళ్లలో అసమర్థత, ప్రభుత్వ ఆధీనంలోని ఏపీ జెన్ కో విద్యుత్ ప్లాంట్లలో సరిగా విద్యుత్ ఉత్పత్తి చేయకపోవడం, పీపీఏల రద్దు వంటి తుగ్లక్ నిర్ణయాల వల్ల బహిరంగ మార్కెట్ లో రూ.15 నుంచి రూ.20 వరకు కూడా పెట్టి విచ్చలవిడిగా విద్యుత్ కొనుగోలు చేశారు. ఈ అదనపు కొనుగోలు భారాన్నంతా ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై మోపుతున్నారు. భారాలు మోపే విషయంలోనూ జగన్ రెడ్డి రివర్స్ లో వెళ్లారు. చంద్రబాబు పాలనలో ప్రజలపై పైసా భారం వేయలేదు. ట్రూ అప్ అనే పదానికే చోటివ్వలేదు. ఇప్పుడు ఆ కాలానికి కూడా ట్రూప్ ఛార్జీలు వసూలు చేయడానికి జగన్ రెడ్డి ఎవరు? ఈ రివర్స్ ట్రూ అప్ బాదుడుకి సంబంధించి 26-11-2020న ఏపీ ఎలక్ట్రిసిటీ కమిషన్ నుంచి ఉత్తర్వు కూడా తెచ్చుకున్నారు. 2014-19 మధ్య కాలానికి సంబంధించి 2016-17, 2017-18, 2018-19 మూడేళ్లకు రూ.3,013 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారం మోపడానికి ఉత్తర్వులు తెచ్చుకున్నారు.

## రైతు రుణమాఫీ అమలుకు రివర్స్ లో ఎందుకు వెళ్లలేదు?

రైతు రుణమాఫీ కింద చంద్రబాబు రూ.15,279 కోట్లు మూడు విడతలుగా చెల్లించారు. నాలుగో విడత రుణమాఫీ కింద కూడా 10-03-2019న జీవో నెం.38 విడుదల చేసి రూ.3,979 కోట్లకు సంబంధించి ఉత్తర్వు ఇచ్చారు. ఇందుకు సంబంధించి పీడీ అకౌంట్ నెం.108-సీఆర్టీలో రూ.4,100 కోట్లు కూడా జమచేశారు. 5వ విడతకు మరో రూ.3,979 కోట్లు మంజూరూ కూడా ఈ జీవోలో ఇచ్చారు. పది శాతం వడ్డీ కూడా కలిపి ఇచ్చారు. టీడీపీ అధికారం కోల్పోయి దుర్మార్గుడైన జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే ఖాతాలో రెడీ గా ఉన్న నగదుతో రైతులకు నాలుగో విడత రుణమాఫీ కింద రూ.3,979 కోట్లు ఇవ్వాల్సి ఉన్నా. జీవో నెం.99(25-09-2019) ఇచ్చి గతంలో రూ.4,100 కోట్లు విడుదల చేస్తూ టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెం.38ని రద్దు చేసి రైతు రుణమాఫీని ఎగ్గొట్టాడు జగన్ రెడ్డి. ఆ నిధులను పక్కదారి పట్టించి దోచుకున్నారు. 2014-19 మధ్య కాలానికి విద్యుత్ ట్రూఅప్ ఛార్జీల భారం మోపుతున్న జగన్ రెడ్డి.. అదే పద్ధతిలో 2014-19 మధ్య చంద్రబాబు రైతుల కోసం చేపట్టిన రుణమాఫీ పథకాన్ని కొనసాగించి నాలుగో విడత రుణమాఫీ కింద నిధులు ఖాతాలో సిద్ధంగా ఉన్నా కూడా రూ.3,979 కోట్లు ఎందుకు ఇవ్వలేదు? ప్రజలకు మేలు చేయడానికి మాత్రం ఆ పద్ధతి అవలంబించరు.

## విద్యుత్ ప్లాంట్లలో జరగని ఉత్పత్తి

ట్రూఅప్ ఛార్జీల బాదుడు చూస్తే 2019-20 కాలంలో రూ.2,542 కోట్లు, 2020-21లో రూ.2914 కోట్లు, 2021-22లోనూ వేల కోట్లు బాదాడు. ప్రతి మూడు నెలలకు బాదుడే బాదుడు. ఇలా ట్రూ అప్ ఛార్జీల పేరుతో కనీసం ఇప్పటి వరకు రూ.10 వేల కోట్లు పైబడి వసూలు చేశారు. ఈ ట్రూ అప్ ఛార్జీల వడ్డనకు ప్రధాన కారణం థర్మల్ పవర్ ప్లాంట్లలో బొగ్గు కొరత వల్ల విద్యుత్ ఉత్పాదన సామర్థ్యానికి తగ్గట్లు లేకపోవడం, ఆ లోటు పూడ్చుకోవడానికి బహిరంగ మార్కెట్ లో అత్యధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేయడం. నార్ల తాతారావు పవర్ స్టేషన్ లో అక్టోబరు 12న కేవలం 42,708 మెట్రిక్ టన్నులే బొగ్గు నిల్వలు ఉన్నాయని, ఇది రెండు రెండు రోజులకే సరిపోతుందని విద్యుత్ శాఖ అధికారులే సీఎంకు చెప్పారు. దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ లో 7 రోజుల కంటే తక్కువగా సరిపోయే 1,14,458 మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలే ఉన్నాయి. ఏ థర్మల్ పవర్ స్టేషన్ చూసినా 2 రోజులు, 7 రోజులకు సరిపడే బొగ్గు నిల్వలు మాత్రమే ఉన్నాయి. కేంద్ర గైడ్ లైన్స్ ప్రకారం 20 నుంచి 30 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండాలి. కానీ, జగన్ రెడ్డి అసమర్థత వల్ల ఆ పరిస్థితి నేడు మన రాష్ట్రంలో లేదు. ఇవాళ బొగ్గు కొరత వల్ల విద్యుత్ ఉత్పాదన సరిగా జరగడం లేదు.

## సులియారీ కోల్ మైన్ ను అదానీకి కట్టబెట్టిన జగన్ రెడ్డి

చంద్రబాబు ముందుచూపుతో బొగ్గు కోసం ఏపీఎండీసీ ద్వారా మధ్యప్రదేశ్‌లో సులియారి కోల్ మైన్‌ను తీసుకున్నారు. ఆ కోల్ మైన్ అదానీ వాళ్లకు కట్టబెట్టారు. అదానీకి బొగ్గు, జెన్ కో కు మసి.. అని పత్రికల్లో ప్రధాన శీర్షికలు వచ్చాయి. జగన్ రెడ్డి చేతిలో ఉన్న కోల్ మైన్ ను ఏపీ జెన్ కో కు ఇవ్వకుండా అదానీకి ఎందుకు కట్టబెట్టారు? ఇదే సులియారి బొగ్గుగని ఏపీ జెన్ కోకు ఇచ్చిఉంటే రాష్ట్రంలోని థర్మల్ ప్లాంట్లకు బొగ్గు కొరత ఉండేది కాదు. కావాల్సినంత విద్యుత్ ఉత్పాదన జరిగి ఉండేది. బహిరంగ మార్కెట్ లో అత్యధిక ధరలకు కొనాల్సిన పరిస్థితి ఉండేది కాదు. కృష్ణపట్నం థర్మల్ పవర్ ప్లాంట్ ఇప్పటికే అడ్డగోలుగా అదానీకి ఇచ్చేశారు. మేజర్ పోర్టులన్నీ అదానీకే. అన్ని అదానీలకే దోచిపెడితే రాష్ట్ర పరిస్థితి ఏంటి? జగన్ రెడ్డి అసమర్థ విధానాల కారణంగా బహిరంగ మార్కెట్ లో రూ.20 వరకు యూనిట్ కు ఖర్చుపెట్టి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. ఈ ఏడాది మేలో రూ.11.26 పైసలకు యావరేజ్ న కొనుగోలు చేశారు. ఏపీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిషన్ ఫిక్స్ చేసిన పర్చేజ్ కాస్ట్ 4.31 పైసలు. మీరు 11 రూపాయలు, 12, 15 రూపాయల వరకు పెట్టి ఏవిధంగా కొనుగోలు చేస్తున్నారు? ఈ భారం అంతా తిరిగి ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపైనే వేస్తున్నారు కదా. నేడు రాష్ట్రంలోని ప్రజలకు ప్రతినెలా కరెంట్ బిల్లు ముట్టుకుంటేనే షాక్ తగులుతోంది. జగన్ రెడ్డి అవినీతి, అసమర్థతే వీటన్నింటికి కారణమని, ఈ వాస్తవాలను రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని పట్టాభిరామ్ కోరారు.

# సమైక్యతా పరుగులో ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూలు విద్యార్థులు



చల్లపల్లి (చైతన్యరథం), అక్టోబర్ 31: సమైక్యతా దినోత్సవం సందర్భంగా చల్లపల్లి ఎన్టీఆర్ ట్రస్ట్ మోడల్ స్కూలులో సమైక్యతా దినోత్సవం భారత్ ఏక్తా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూలు తరపున పిఇటి జగదీష్, వార్డెన్ సంతోష్, విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమైక్యతా పరుగును సిఐ రవికుమార్ ప్రారంభించగా, విద్యార్థులతో ఎస్ఐ సందీప్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిఐ భీమేశ్వర రవికుమార్ మాట్లాడుతూ... నేటి యువత దేశ సమైక్యత, సమగ్రతను కాపాడాలని కోరారు. చల్లపల్లి ఎస్ఆర్ వైఎస్ పి జూనియర్ కళాశాల వద్ద నుంచి ప్రధాన కూడలివరకు సమైక్యతా పరుగు నిర్వహించారుస. ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఎన్టీఆర్ మోడల్ స్కూలు విద్యార్థులు, చల్లపల్లి సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ సిబ్బంది, విజయక్రాంతి జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# నారాయణపై జగన్‌రెడ్డి కక్షసాధింపు వైఖరి

- ముందుగా జగన్‌రెడ్డి బెయిల్ రద్దు చేయలి
- టిడిపి నెల్లూరు నగర అధ్యక్షుడు సుబ్బారావు




నెల్లూరు (చైతన్యరథం), అక్టోబర్ 31: లక్షలాదిమంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన పొంగూరు నారాయణపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్షసాధింపు వైఖరి ప్రదర్శిస్తున్నారని నెల్లూరు నగర టిడిపి అధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ధ్వజమెత్తారు. నెల్లూరులో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్ కు బెయిల్ నిబంధనలు వర్తించవా అని ప్రశ్నించారు. ప్రజలు సొమ్మును దోచుకుంటూ రాష్ట్రాన్ని జగన్ భ్రష్టు పట్టిస్తున్నారని అన్నారు. జగన్ మోసం రెడ్డి పాలనలో అత్యాచారాలు చేసిన వారిని అరెస్టు చేయరు, హత్యలు చేసిన వారని అరెస్టు చేయరు, విద్యార్థులకు మంచిచేస్తున్న నారాయణవంటి వారిని మాత్రం అరెస్టు చేస్తారని అన్నారు. 36 కేసులున్న జగన్మోహన్ రెడ్డికి కూడా బెయిల్ రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కోర్టులోనే దొంగల పడే దుస్థితి మన రాష్ట్రంలో ఉంది. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థత పూర్తిగా నిర్వీర్యమైపోయిందని అన్నారు. కుట్ర పూరితంగానే నారాయణ బెయిల్ రద్దు చేశారని అన్నారు. నెల్లూరు ప్రజల ఆశీస్సులు ఉన్నంతవరకు ఎన్ని కుట్రలు చేసిన పొంగూరు నారాయణను ఏమీ చేయలేరని సుబ్బారావు పేర్కొన్నారు.

# నరేంద్రకు ఎంపి జయదేవ్ పరామర్శ





గుంటూరు (చైతన్యరథం), అక్టోబర్ 31: ఇటీవల సిఐడి పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురైన టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్రను పలువురు ప్రముఖులు పరామర్శించారు. గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ నరేంద్ర నివాసానికి వెళ్లి ఆయనకు సంఘీభావం తెలిపారు. నరేంద్ర కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నరేంద్రను పరామర్శించిన వారిలో ప్రముఖ సినీ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి, టిడిపి జోనల్ మీడియా కోఆర్డినేటర్ చిట్టాబత్తుని చిట్టిబాబు, గుంటూరు నగర టిడిపి అధ్యక్షుడు డేగల ప్రభాకర్, గుంటూరు తూర్పు ఇన్చార్జి నజీర్ అహమ్మద్, పార్టీనేతలు గోళ్ల ప్రభాకర్, కోడూరు జయప్రకాష్, అశోక్ యాదవ్, డాక్టర్ మురళి ఉన్నారు.

# రియల్ టైమ్ స్ట్రాటజీపై శిక్షణ



బాపట్ల (చైతన్యరథం), అక్టోబర్ 31: బాపట్ల జిల్లా చీరాలలో రియల్ టైమ్ స్ట్రాటజీ పై ట్రైనింగ్ కార్యక్రమాన్ని ఆర్ టిఎస్ రాష్ట్ర ట్రైనర్, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి నిర్వహించారు. బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, పర్చూరు ఎమ్మెల్యే సాంబశివరావు అధ్యక్షతన ఆమె చీరాల నియోజకవర్గంలో నిర్వహించారు. ఎన్టీఆర్ కు నివాళులు అర్పించిన అనంతరం శిక్షణ ప్రారంభించారు. రాష్ట్ర పార్టీ నేతలు, రాష్ట్ర అనుబంధ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, గ్రామ, వార్డు శాఖ అధ్యక్షులకు ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోన్ 3 ఇంచార్జి, కొండేపి ఎమ్మెల్యే డోలా బాల వీరాంజనేయ స్వామి, చీరాల తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎం. ఎం.కొండయ్య, పార్టీ అబ్జర్వర్ మాణిక్యాల రావు, తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులను నట్టేట ముంచిన జగనన్న ప్రభుత్వం

- టీడీపీ ఎస్టీ సెల్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ



గుంటూరు, అక్టోబరు 31(చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం లో గిరిజనులను నట్టేట ముంచారని టీడీపీ జిల్లా ఎస్.టి. సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ మండిపడ్డారు. ముఖ్యమంత్రి జగన్ గిరిజనులకు గోరంతలు చేసి కొండంతలుగా చేసినట్లు చెప్పుకుంటున్నారని సోమవారం ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు. లేటరైట్ పేరుతో బాక్సైట్ తవ్వి గిరిజన సంపదను కొల్లగొడుతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన 18 గిరిజన సంక్షేమ కార్యక్రమాలను వైసీపీ నిర్వీర్యం చేసిందని పేర్కొన్నారు. గిరిజనులకు ఏమి న్యాయం చేశారని ప్రశ్నించారు. కార్పొరేషన్ నిధులు ఏమయ్యాయని అడిగారు. సబ్సిడీ లోన్స్ ఎక్కడున్నాయని, విదేశీ విద్య పథకంని ఎక్కడికి పంపారని, పెళ్లి కానుక ఎక్కడ ఉందని, గిరిజన బిడ్డలకు జాబ్ క్యాలెండర్ ఎక్కడన్న ప్రశ్నలను సంధించారు. గిరిజనుల అభివృద్ధికి గడిచిన మూడున్నర ఏళ్లుగా ఒక్క పైసా ఖర్చు పెట్టకుండా గిరిజనుల అభివృద్ధికి బడ్జెట్ లో కేటాయించిన 1600 కోట్ల రూపాయలు వైసీపీ ప్రభుత్వం వేరే వాటికి దారి మళ్లించినట్లు వివరించారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ను చట్టుబండలు చేస్తుంటే ఏడుగురు వైసీపీ శాసనసభ్యులు, ఒక వైసీపీ ఎంపీ నోరుమెదపడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులపట్ల చిత్తశుద్ధి ఉంటే వైసీపీ శాసనసభ్యులు, ఎంపీ, డిప్యూటీ సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# అంగరంగ వైభవంగా 'బాటా' స్వర్ణోత్సవ వేడుకలు



- ముఖ్య అతిథిగా ప్రముఖ నిర్మాత అశ్వనీదత్
- జయరాం కోమటికి ప్రవాస బంధు..
- డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డికి దాతృత్వ సింధు ప్రదానం

కాలిఫోర్నియా: అగ్రరాజ్యం అమెరికాలోని బే ఏరియా తెలుగు అసోసియేషన్(బాటా) ఏర్పడి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవవేడుకలను పండుగ వతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గోల్డెన్ జూబ్లీ వేడుకలను అత్యంత ఘనంగా ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమం బే ఏరియా తెలుగు సంఘం విజయాల కిరీటంలో మరో కలికితురాయిగా నిలిచింది. సభ్యులందరి మద్దతుతో 'బాటా' బృందం కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమానికి అమెరికా సహా భారత్ నుంచి అతిరథ మహారథులు హాజరయ్యారు. అత్యంత శోభాయమానంగా జరిగిన కార్యక్రమంలో అనేక విశేషాలు చోటు చేసుకున్నాయి. 'బాటా' స్వర్ణోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలుగు చిత్రసీమలో మకుటంలేని మహారాజుగా విరాజిల్లుతున్న ప్రముఖ నిర్మాత సి. అశ్వనీదత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డికి దాతృత్వ సింధు, జయరాం కోమటికి ప్రవాస బంధు బిరుదులు ప్రదానం చేశారు. అదేవిధంగా తెలుగు భాషలో తనదైన గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ రచయిత, రేడియో వ్యాఖ్యత కిరణ్ ప్రభ పాల్గొన్నారు. స్వర్ణోత్సవానికి 'బాటా'లోని పాత, ప్రస్తుత కమిటీ సభ్యులు సైతం హాజరయ్యారు. శాంతా క్లారా కన్వెన్షన్ సెంటర్లో జరిగిన 'బాటా' 50 ఏళ్ల పండుగ... పండితుల వేద,మంత్రాలతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి 'బాటా' సభ్యులు, మద్దతు దారులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. తొలుత జ్యోతిని వెలిగించి ఈ వేడుకలను ప్రారంభించారు. ఎస్ఎఫ్ఓ భారత రాయబార కార్యాలయం దౌత్యవేత్త సీజీ డాక్టర్ టీవీ నాగేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మేయర్ రిచ్ ట్రాన్, మిల్పిటాస్, కౌన్సిల్ సభ్యుడు రాజ్ సాల్వాన్, ఫ్రీమాంట్ అసెంబ్లీ సభ్యుడు యాష్ కల్రా, శాంటా క్లారా కౌంటీ బోర్డ్ వైస్ ప్రెసిడెంట్ సుసాన్ ఎలెన్‌బర్గ్, మేయర్ లిసా గిల్మోర్, సన్నీవేల్ సూపర్‌వైజర్ ఒట్టో లీ, శాంటా క్లారా కౌంటీ, అసెంబ్లీ ప్రతినిధిగా సభ్యులు అలెక్స్ లీ, సూపర్ వైజర్ సిండీ చావెజ్, శాంటా క్లారా కౌంటీ, శాంటా క్లారా కౌంటీ డిస్ట్రిక్ట్ అటార్నీ జెఫ్ రోజెన్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ సభ్యుడు రో ఖన్నా, ఎరిక్ స్వాల్వెల్ బాటాకు అబినందనలు తెలిపారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా నుంచి సతీష్ వేమూరి(కార్యదర్శి) హాజరై సంఘం తరపున అబినందనలు తెలిపారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

బాటా స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కూచిపూడి నృత్య వైభవం ప్రదర్శనను షో కేసు అఫ్ బే ఏరియా కూచిపూడి డాన్స్ స్కూల్స్, క్లాసికల్ డాన్స్ పెరఫార్మన్సెస్ బై వారిజెస్ కూచిపూడి డాన్స్ స్కూల్స్ వారు ప్రదర్శించారు. శివ నూపురం స్కూల్ అఫ్ కూచిపూడి డాన్స్ కు చెందిన సింధు సురేంద్ర, సంస్కార్ స్కూల్ ఆఫ్ డ్యాన్స్ కు చెందిన సమిధ సత్యం, నాట్య వేదం కూచిపూడి డాన్స్ అకాడమీ శ్రీవిద్య దైతా, నాట్యాలాయ కూచిపూడి స్కూల్ అఫ్ డాన్స్ కు చెందిన జ్యోతి లక్కరాజు, మాధురి కిషోర్ కూచిపూడి స్కూల్ కు చెందిన మాధురి కిషోర్, నృత్యానంద స్కూల్ అఫ్ కూచిపూడి డాన్స్ కు చెందిన హిమబిందు చల్ల, కూచిపూడి ఆర్ట్ సెంటర్ కు చెందిన సునీత పెండెంకంటి తమ ప్రదర్శనలతో ఆహుతులను అలరించారు.

## జానపద కోలాహలం!

ఆంధ్రప్రదేశ్, తెలంగాణల నుంచి వచ్చిన జానపద నృత్య కళలను ప్రదర్శించారు. లంబాడీ, డప్పు, థింసా, గరగలు, బతుకమ్మ, కోలాటం, బోనాలు ప్రదర్శించారు. మాయా మశ్చీంద్ర. విద్యుత్ కాంతులతో కూడిన డ్యాన్స్ షో అందరినీ అలరించింది. తెలుగు సంప్రదాయ వివాహ క్రతువును కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. అదేవిధంగా 100 మందికిపైగా చిన్నారులు డ్యాన్స్ డ్రామా ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అందరినీ గిలిగింతలు పెట్టే హాస్యభరిత కార్యక్రమం జబర్దస్త్ అందరినీ ఆకట్టుకుంది. ఆటో రాంప్రసాద్, బుల్లెట్ భాస్కర్ టీం ప్రదర్శించిన స్కిట్స్ అందరికీ కితకితలు పెట్టాయి. ఇక గాడ్ ఫాదర్ మూవీలోని తార్ మార్ తక్కర్ మార్ పాటకు డ్యాన్స్ అలరించింది. సంగీత దర్శకుడు ఎస్.ఎస్ తమన్‌ను గర్తుకు తెచ్చేలా కార్యక్రమం నిర్వహించారు. పౌరాణిక నాటకాల విషయానికి వస్తే.. శ్రీకృష్ణ రాయబారం పద్యనాటకాన్ని ప్రదర్శించారు. విజువల్ ఎఫెక్ట్ అందరినీ ఆకట్టుకున్నాయి. వీణ ది ఎవరెస్ట్ పేరుతో నిర్వహించిన ఫణి నారాయణ బృందం నిర్వహించిన వీణ కచేరీ వీనుల విందు చేసింది. జంతర్ మంతర్ కామెడీ స్కిట్ అందరినీ మంత్రముగ్దులను చేసింది. సంగీతం, నృత్యం అందరినీ ఊహావిహారం చేయించింది. ప్రముఖ యాంకర్, నటి అనసూయ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ డ్రమ్మర్ శివమణితో సహా లైవ్ ఆర్కెస్ట్రాతో జాతీయ అవార్డు విజేత ఎస్ఎస్ థమన్ చేసిన గ్రాండ్ ఫినాలే ఆహూతులను మైమరపింపజేసింది. కార్యక్రమానికి 'నమస్తే ఆంధ్ర' సంస్థ మీడియా పార్టనర్‌గా వ్యవహరించింది హరినాథ్ చికోటి (బాటా అధ్యక్షుడు) ఆధ్వర్యంలో వాలంటీర్లు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొండల్ రావు కొమరగిరి (వైస్ ప్రెసిడెంట్), అరుణ్ రెడ్డి, వరుణ్ ముక్క, శివ కదా, స్టీరింగ్ కమిటీ సభ్యులు రవి తిరువీధుల, కామేష్ మల్ల, శిరీష బత్తుల, యశ్వంత్ కుదరవాలి, సుమంత్ పుసులూరి, కల్చరల్ డైరెక్టర్లు శ్రీదేవి పసుపులేటి, శ్రీలు వెలిగేటి, తారక దీప్తి, నామినేటెడ్ కమిటీ సభ్యులు హరి సన్నిధి, సురేష్








శివపురం, శరత్ పోలవరపు, యూత్ కమిటీ సభ్యులు ఉదయ్, సంకేత్, సందీప్, ఆదిత్య, గౌతమి, హరీష్, క్రాంతి. బాటా సలహా బోర్డు డైరక్టర్లు జయరాం కోమటి, విజయ ఆసూరి, వీరు వుప్పాల, ప్రసాద్ మంగిన, కరణ్ వెలిగేటి, రమేష్ కొండా, కళ్యాణ్ కట్టమూరి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన నేపథ్యంలో వారు ధన్యావాదాలు తెలిపారు.

## "సాహితీ బాట" కార్యక్రమం!

ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ కె. గీతామాధవి కన్వీనర్ గా, కిరణ్ ప్రభ గౌరవ సలహాదారుగా జరిగిన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి, ప్రముఖ వైద్యులు డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత వేమూరి వెంకటేశ్వరరావు సాహితీ జీవన సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. డాక్టర్ మేడసాని మోహన్ అష్టావధానంలో.. పాలడుగు శ్రీచరణ్ సంచాలకత్వం వహించారు. చివరగా మృత్యుంజయుడు తాటిపాముల అధ్యక్షతలో జరిగిన కథాచర్చలో మంచి కథ రాయడం ఎలా?అనే అంశాలపై విస్తృతమైన చర్చ నిర్వహించారు. అదేవిధంగా చిన్నారులకు ఏకపాత్రాభినయం, ఫ్యాన్సీ డ్రస్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీదేవి యెర్నేని, పద్మ శాంతి, సునీత రాయపనేని సహకారం అందించారు. ఐటీ ఫోరమ్ ఆధ్వర్యంలో ఎమెర్జెంగ్ మార్కెట్స్ అండ్ ట్రెండ్స్ అనే అంశంపై జేపీ వేజెండ్ల, కరుణ్ వెలిగేటి నేతృత్వంలో ప్యానల్ డిస్కషన్ జరిగింది. సీతా భరతల నేతృత్వంలో మహిళా సంఘం రైజ్ ఆఫ్ ఉమెన్.. యాజ్ దే ఫిట్ అనే అంశంపై చర్చ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ యాంకర్ అనసూయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలుగు పద్యాలు కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# భాష నాగరికతను, సాంస్కృతిక వారధిగా నిలుస్తుంది!

**• జిడబ్లుటిసిఎస్ అధ్యక్షురాలు సాయిసుధ • వాషింగ్టన్‌లో తెలుగు సాంస్కృతిక సంఘం ఉత్సవాలు**



వాషింగ్టన్: భాషఅనేది సాంస్కృతిక వారధిగా నిలుస్తుందని సాయిసుధా పాలడుగు అన్నారు. వాషింగ్టన్ డీసీలో గ్రేటర్ వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రముఖ సినీ నటులు సీతా రామం బృందం దుల్కర్ సల్మాన్, మృణాల్ ఠాకూర్, స్వప్న దత్, హను రాఘవపూడి ఇతర సంగీత కళాకారులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సాయిసుధా పాలడుగు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూటీసీఎస్ అధ్యక్షురాలు సాయి సుధ మాట్లాడుతూ.. భాష నాగరికతను నేర్పిస్తుంది. తెలుగుభాష తియ్యందనాన్ని, తెలుగుజాతి గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలన్నారు. భాషను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అమెరికా తెలుగు సంఘాల్లో జీడబ్ల్యూటీఎస్ కు ప్రత్యేక స్థానం ఉంది. అమెరికాలో ఉన్న అన్ని సంస్థల కంటే ఈ సంస్థకి సుదీర్ఘ చరిత్ర ఉందన్నారు. తెలుగు భాషను, సంస్కృతీ సంప్రదాయాలను ఘనంగా చాటుతూ, గత 47 సంవత్సరాలుగా ప్రతి తరానికి దగ్గర చేస్తూ ముందుకు సాగుతుందన్నారు.

**దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ..** ఇంత మంది తెలుగువారిని ఒకచోట కలుసుకోవటం సంతోషంగా ఉందన్నారు. నా సినిమాలను అమెరికాలో ఉన్న తెలుగు ప్రజలు బాగా ఆదరిస్తున్నందుకు కృతజ్ఞతలు. కాలం మారుతున్నా, నాగరికత మారుతున్నా, సంస్కృతి మారుతున్నా.. అమెరికాలో ఉన్న తెలుగువారు మాత్రం తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను, పండుగలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. ఒక మహిళగా సాయిసుధా ఈ సంస్థను సమర్థంగా నడిపించిందని కొనియాడారు. సినీ నటి మృణాళ్ ఠాకూర్ మాట్లాడుతూ.. సీతారామం చిత్రాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. స్వప్న దత్ మాట్లాడుతూ.. తెలుగు సినీ పరిశ్రమ అనేకమంది నటులకు అవకాశాలు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ వేమన, నరేన్ కొడాలి, కృష్ణ లాం, మన్నవ సుబ్బారావు, సత్య సూరపనేని, వెంకట్రావు మూల్పూరి, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు చంద్ర మాలవత్తు, రవి అడుసుమిల్లి, విజయ్ అట్లూరి, సుష్మా అమరుత్తలూరి, రాజేష్ కాసరనేని, భాను మాగులూరి, ఉమాకాంత్ రఘుపతి, ప్రవీణ్ కొండగ, శ్రీనివాస్ గంగ, యష్ బద్దులూరి, శ్రీ విద్యా సోమ, సురేష్ పాలడుగు, మన్నె సుశాంత్, ఫణి తాళ్లూరి, మన్నె సత్యనారాయణ, తానా 2023 కాన్ఫరెన్స్ ఛైర్మన్ రవి పొట్లూరి, తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు పాల్గొన్నారు. తానా, ఆటాతో సహా పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జిడబ్లుటిసిఎస్ ప్రస్థానంలో మరో మైలు రాయిగా నిలిచిపోతుంది. ప్రవాసాంధ్రులు ఈ కార్యక్రమానికి వేలసంఖ్యలో హాజరయ్యారు. సమాజసేవలో ముందున్న పలువురికి దుల్కర్ సల్మాన్ జ్ఞాపికలు అందజేశారు. చిన్నారుల నృత్యాలు, మహిళల ఫ్యాషన్ షో అందరినీ అలరించాయి.







## జాతీయం
## NATIONAL NEWS

# అత్యాచార నిర్ధారణకు ఆ పరీక్షను ఆపండి

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం కోర్టు ఆదేశం
- రెండు వేళ్ల పరీక్షలపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** అత్యాచారం జరిగిందా లేదా అని నిర్ధారించడానికి అత్యాచార బాధితులకు చేసే రెండు వేళ్ల పరీక్షను నిలిపివేయాలని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలను అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు సోమవారం ఆదేశించింది. ఇప్పటికీ ఆ విధంమైన పరీక్ష నిర్వహించడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మహిళల గౌరవానికి, గోప్యతకు భంగం కలిగించడమేగాక ఇది చట్ట విరుద్ధమని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు డీవై చంద్రచూడ్, హిమా కోహ్లిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. ఈ పరీక్ష జరక్కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోర్టు కేంద్రాన్ని, ఆయా రాష్ట్రాల డీజీపీలు, హెల్త్ సెక్రటరీలను ఆదేశించింది. అత్యాచారం, హత్య కేసులో దోషిగా తేలిన ఓ వ్యక్తిని జార్ఖండ్ హైకోర్టు నిర్దోషిగా విడిచిపెడుతూ తీసుకున్న నిర్ణయాన్ని డివిజన్ బెంచ్ తోసిపుచ్చుతూ, దోషిగా నిర్ధారించిన ట్రయిల్ కోర్టు నిర్ణయాన్ని సమర్ధించింది. ఈ సందర్భంగా, రెండు వేళ్ల పరీక్షలపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అత్యాచార నిర్ధారణకు వైద్యులు 'రెండు వేళ్ల' పరీక్షను నిర్వహించడం అత్యంత అమానవీయమని, ఈ పరీక్ష బాధితుల గోప్యతా హక్కుకు తీవ్ర భంగకరమని పేర్కొంటూ 2013 మేలో సుప్రీంకోర్టు నిషేధం విధించింది. ఈ విషయాన్ని ధర్మాసనం ప్రస్తావిస్తూ, ఇప్పటికీ సమాజంలో ఏదో ఒక చోట ఇలాంటివి చోటుచేసుకుంటుండటం దురదృష్టకరమని పేర్కొంది. లైంగికంగా చురుకుగా ఉన్న మహిళ అత్యాచారానికి గురికాదని చెప్పలేమని అభిప్రాయపడింది. రెండు వేళ్ల పరీక్షల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ధర్మాసనం కొన్ని మార్గదర్శకాలను సూచించింది. టు ఫింగర్స్ టెస్ట్ జరక్కుండా చూడాలంటూ ఆదేశాలు జారీ చేసింది. వ్యక్తిగతంగా ఎవరు ఇలాంటి చర్యలకు పాల్పడినా అనుచిత ప్రవర్తనకు పాల్పడినట్టుగా నిర్ధారించి, వారిపై చర్యలు తీసుకోవాలని కూడా తెలిపింది. అలాగే, టూ ఫింగర్స్ పరీక్షలకు సంబంధించిన విద్యా విషయక సమాచారాన్ని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల పాఠ్యాంశాల నుంచి తొలగించాలని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులను సుప్రీం కోర్టు ఆదేశించింది.

# వంతెన కూలిన ఘటనలో 141కి చేరిన మృతుల సంఖ్య

- సంఘటనా స్థలానికి వెళ్లనున్న ప్రధాని మోదీ
- బ్రిడ్జి కాంట్రాక్టర్‌తోపాటు 9 మంది అరెస్ట్
- మృతుల కుటుంబాలకు రూ.6 లక్షల ఆర్థిక సాయం



**మోర్బీ, అక్టోబరు 31:** గుజరాత్‌లో మచ్చు నదిపై వేలాడే వంతెన కూలిన ఘటనలో మృతులు 141కి చేరారు. దాంతో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సోమవారం ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ప్రధాని మంగళవారం ఆ ప్రాంతాన్ని సందర్శించనున్నారు. ఈ ఘనకు సంబంధించి 9 మందిని అరెస్టు చేసినట్లు రాజ్‌కోట్ రేంజ్ ఐజీ అశోక్ యాదవ్ చెప్పారు. అరెస్ట్ అయిన వారిలో బ్రిడ్జి కాంట్రాక్టర్, ఒరేవా కంపెనీ మేనేజర్, టికెట్ క్లర్కులు ఉన్నట్లు తెలిపారు. ఈ ఘటనపై విచారణ కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కాగా, ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు గుజరాత్ ప్రభుత్వం రూ. 4 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 లక్షలు మొత్తం ఒక్కో కుటుంబానికి రూ.6 లక్షల ఆర్థిక సాయం ప్రకటించాయి.

# రూ.69.95 కోట్ల విలువైన హెరాయిన్ పట్టివేత



**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు ఆదివారం బెలిజ్ దేశస్థుడి నుంచి రూ.69.95 కోట్ల విలువైన హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. జోహన్నెస్‌బర్గ్ నుంచి దోహా మీదుగా వచ్చిన ఓ ప్రయాణికురాలి నుంచి తెల్లగా పొడి రూపంలో ఉన్న 9 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు జాయింట్ కమీషనర్ ఆఫ్ కస్టమ్స్ (ఐజీఐ విమానాశ్రయం) నిషా గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఆమెను ఎన్‌డీపీఎస్ చట్టం కింద అరెస్టు చేశారు.

# ఛత్తీస్‌గఢ్ ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోల మృతి





**రాయ్‌పూర్, అక్టోబరు 31 :** ఛత్తీస్‌గఢ్‌లో సోమవారం తెల్లవారు జామున జరిగిన భద్రతా దళాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. కాంకేర్ జిల్లాలోని సిక్సోడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కద్మే శివారు అటవీ ప్రాంతంలో ఈ ఎదురుకాల్పులు జరిగాయి. జిల్లా రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ), సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) ప్రత్యేక బృందాలు ఆపరేషన్‌లో భాగంగా కూంబింగ్ నిర్వహిస్తుండగా ఎదురుకాల్పులు జరిగినట్లు అధికారులు చెప్పారు. తొలుత కొందరు మావోయిస్టులు డీజీఆర్ పెట్రోలింగ్ బృందంపై కాల్పులు జరిపారని, తరువాత వారు కూడా కాల్పులు జరిపినట్లు వివరించారు. కాల్పుల అనంతరం సంఘటనా స్థలంలో ఇద్దరి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.




# ఉక్రెయిన్‌లో అణ్వాయుధాలు వాడితే తీవ్ర పరిణామాలు

• రష్యాకు బ్రిటన్ హెచ్చరిక

లండన్ : ఉక్రెయిన్‌లో ఇరుదేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధంగా రష్యా అణ్వాయుధాల వినియోగిస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని బ్రిటన్ గట్టిగా హెచ్చరించింది. ఉక్రెయిన్ నుంచి ధాన్యం ఎగుమతులను అడ్డుకోవద్దని విదేశాంగ కార్యదర్శి జేమ్స్ రష్యాను కోరారు. అణ్వాయుధాల



వినియోగం సంఘర్షణ స్వభావాన్ని మారుస్తుందని బ్రిటన్ పేర్కొంది. ప్రపంచంలో మరే ఇతర దేశం అణు వినియోగం గురించి మాట్లాడటం లేదు. ఏ దేశం రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను బెదిరించడం లేదని పేర్కొన్నారు. గత నెలలో బ్రిటీష్ నేవీ సిబ్బంది నార్డ్ స్ట్రీమ్ గ్యాస్ పైప్‌లైన్‌లను పేల్చివేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ శనివారం తెలిపింది. క్రిమియాలోని రష్యా నల్ల సముద్రం నౌకాదళానికి చెందిన నౌకలపై ఉక్రేనియన్ డ్రోన్ దాడులకు అదే విభాగానికి చెందిన బ్రిటీష్ నిపుణులు శనివారం దర్శకత్వం వహించారని రష్యా మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆ వ్యాఖ్యలపై మాత్రం బ్రిటన్ స్పందించలేదు. ఇప్పుడు క్రెమ్లిన్ తప్పుడు వాదనలను ఆశ్రయిస్తోంది. రష్యా ప్రభుత్వం చేసేదానికంటే ఎక్కువగా చెప్పే కథనాలను బయటకు వదులుతోంది.



## బ్రెజిల్ ఎన్నికల్లో వామపక్షనేత

# లూలా డాసాల్వా ఘనవిజయం

బ్రెజిల్ : బ్రెజిల్‌లో తాజాగా జరిగిన ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు బోల్సోనారోపై మాజీ వామపక్ష నాయకుడు లూలా తిరిగి లేని ఆధిక్యం సాధించారు. తీసుకువస్తుంది. బ్రెజిల్ ఓటర్లు అధ్యక్షుడు జైర్ బోల్సోనారోను తొలగించి అతని స్థానంలో వామపక్ష మాజీ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వాను ఎన్నుకున్నారని ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ విజయం డా సిల్వాకు అద్భుతమైన రాజకీయ పునరుజ్జీవనాన్ని ఇచ్చింది. జైలు నుంచి అధ్యక్ష పదవికి ఎంపిక వరకు ఆయన ప్రస్థానం ఊహించని మలుపులు తిరిగింది. అత్యంత శక్తివంతమైన నాయకుడిగా భావించే బోల్సోనారోకు బ్రెజిల్ ప్రజలు ఉద్వాసన పలికారు. కొన్నేళ్లుగా ఆయన అమెజాన్ రెయిన్‌ఫారెస్ట్ విధ్వంసాన్ని వేగవంతం చేశారు. బ్రెజిల్‌లో దాదాపు 7లక్షల మంది మరణించిన మహమ్మారిని అనాలోచిత విధానాలతో తీవ్రతరం చేసి ఆయన ప్రపంచ దృష్టిని ఆకర్షించాడు. ఇటీవల బ్రెజిల్ ఎన్నికల వ్యవస్థను అణగదొక్కేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు స్వదేశంలో, విదేశాల్లో కూడా ప్రజాస్వామ్యవాదులను ఆందోళనకు గురిచేశాయి. అలాగే ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాల్లో ఒకటైన బ్రెజిల్ ఎన్నికల ఫలితాలపై ఆదివారం ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని కలిగించింది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు మోసంతో నిండిపోయాయని అధ్యక్షుడు బోల్సోనారో ఆరోపించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాదిరిగా ఆయన ఓటమిని అంగీకరించలేదు. తన ఆదేశం మేరకు చాలా మంది మద్దతుదారులు వీధుల్లోకి వస్తారని ప్రతిజ్ఞ చేశారు. ఎన్నికల ఫలితాలను ఆయన ఒప్పుకుంటాడా, లేదా అన్నది ఇంకా అస్పష్టంగానే ఉంది. పది లక్షల మంది బ్రెజిలియన్లు బోల్సోనారో వైఖరితో విసిగిపోయారని ఆదివారం నాటి ఫలితాలను బట్టి స్పష్టమైంది. బ్రెజిల్ లో 34 సంవత్సరాల్లో సిటింగ్ అధ్యక్షుడు తిరిగి ఎన్నికలో విజయం సాధించడంలో విఫలం కావడం ఇదే మొదటిసారి.

# మాజీ సైనికుల నిధికోసం రిషీ సునాక్ అభ్యర్థన

• తొలి విరాళమిచ్చిన అక్షతామూర్తి

లండన్: యుకె సాయుధ దళాల సంఘం, వారి కుటుంబాల కోసం జాతీయ నిధికి ఉదారంగా విరాళాలు అందించాలని బ్రిటన్ ప్రధాని రిషి సునక్ బ్రిటన్ ప్రజలను కోరారు. ప్రజల నుండి మద్దతు కోరుతూ సునక్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో తన సతీమణి, బ్రిటన్ ప్రథమ మహిళ అక్షతా మూర్తి నిధికి విరాళం ఇస్తున్న ఫోటోలను పోస్ట్ చేశాడు. దేశం కోసం తమ ప్రాణాలను అర్పించే వారి కంటే గొప్ప త్యాగం లేదని సునాక్ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ చేశారు. ఈరోజు యావత్ దేశాన్ని రక్షించే వారిని గౌరవించడానికి ఉదారంగా విరాళాలు ఇవ్వాలని బ్రిటన్ మొదటి భారతీయ సంతతి ప్రధాని రిషి సునాక్ పిలుపునిచ్చారు. అక్టోబర్ 24న బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన మొదటి బహిరంగ ప్రసంగంలో సునాక్ మాట్లాడుతూ... సైన్యాన్ని బలోపేతం చేయవలసిన ఆవశ్యకత గురించి వివరించారు. గసగసాల అప్పీల్ అనేది రాయల్ బ్రిటిష్ లెజియన్ అతిపెద్ద నిధుల సేకరణ ప్రచారం. ప్రతి సంవత్సరం నవంబర్‌లో రిమెంబరెన్స్ సమయంలో ఈ నిధుల జరుగుతుంది. రాయల్ బ్రిటీష్ లెజియన్ తన వెబ్‌సైట్‌లో 1921 నుండి సేవా పురుషులు, మహిళలు, మాజీ సేవకులు, వారి కుటుంబాలకు మద్దతు ఇస్తోందని పేర్కొంది. మొట్టమొదట గసగసాల అప్పీల్ 1921లో జరిగింది. అప్పీలు చేసిన వెంటనే గసగసాలన్నీ దాదాపు అమ్ముడై 1,06,000 పౌండ్ల నిధులు లభించాయి. ఆ సమయంలో ఇది గణనీయమైన మొత్తమే. ఈ డబ్బు ఒకటో ప్రపంచ యుద్ధం అనుభవజ్ఞులకు, ఉపాధి, గృహనిర్మాణంలో సహాయం చేయడానికి ఉపయోగించారు. రాయల్ బ్రిటిష్ లెజియన్ ప్రకారం మొదటి ప్రపంచయుద్ధ సమయంలో పశ్చిమ ఐరోపాలో చాలా పోరాటాలు జరిగాయి. పల్లెలు బాంబులు వేయబడ్డాయి. అంతకుముందు అందమైన ప్రకృతి దృశ్యాలు మట్టిగా మారాయి. రాయల్ బ్రిటిష్ లెజియన్ యుకెలో నిర్వహించే రిమెంబరెన్స్ 100 సంవత్సరాల క్రితం కంటే చాలా భిన్నంగా ఉందని చెప్పారు. ప్రజలు





తమ రాజకీయ లేదా మత విశ్వాసాలు ఏవైనా వాటికి అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. గసగసాల అప్పీలు చారిత్రక చిహ్నంగా మిగిలిపోయింది.

# జగన్‌కు సెక్యూరిటీ గార్డ్‌గా వ్యవహరిస్తున్న సిఐడి చీఫ్




**● రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం**
**: వంగలపూడి అనిత**

**కడప (చైతన్యరథం) అక్టోబర్ 31:** సిఐడి చీఫ్ సునీల్ సీఎంకు సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడని, ప్రతిపక్ష నేతలపై కావాలనే కేసులు పెట్టి అనేక ఇబ్బందులకు గురిచేస్తోందని తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత మండిపడ్డారు. తాను అంబేద్కర్ వాదినని చెప్పుకునే సునీల్‌కుమార్ పలువురికి ఆదర్శంగా ఉండాల్సింది పోయి రాష్ట్రంలో ప్రత్యేకంగా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు పరిచేలా చూస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాటి దళితుడైన డాక్టర్ సుధాకర్‌ను పిచ్చోడనే ముద్రవేసి అతను చనిపోయేలా చేసింది జగన్‌రెడ్డి కాదా? చీరాల్లో మాస్క్ పెట్టుకోలేదనే కారణంగా కొట్టి చంపింది వాస్తవం కాదా? వరప్రసాద్‌కు గుండు కొట్టించిన వ్యక్తిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? కోడికత్తి నాటకమాడి జగన్‌రెడ్డి సీఎం అయితే దళితుడైన కోడికత్తి శ్రీను జైలుపాలయ్యాడు. దళితులను అడ్డంపెట్టుకుని రాజ్యాధికారం చేపట్టిన జగన్ కుటుంబం దళితుల్ని అన్ని విధాలుగా తొక్కేస్తుందన్నారు. దళితుడైన సిఐడి చీఫ్‌ను అడ్డం పెట్టుకుని సీఎం జగన్ నాటకాలాడుతున్నారని, దళితుల్ని హీనంగా చూస్తున్న జగన్ దగ్గర సునీల్‌కుమార్ ఎలా పనిచేయ గలగుతున్నారు? అని మండిపడ్డారు. పులివెందులలోని నాగమ్మ విషయంలో మాపై అట్రాసిటీ కేసులు పెట్టిన పోలీసులు... చిత్తశుద్ధి ఉంటే దళిత బిడ్డ నాగమ్మకు న్యాయం చేయగలరా? అని ప్రశ్నించారు. సునీల్ వ్యవహారశైలి వల్ల చాలా మంది పోలీసులు వారి ఉద్యోగాలకు ఎసర తెచ్చుకుంటున్నారని, వచ్చేది మా ప్రభుత్వమేనని ఎవర్ని వదిలే ప్రసక్తే లేదన్నారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఏ ఒక్కరిని తాము వదిలే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీ.టెక్ రవి, మల్లెల లింగారెడ్డి, ఎమ్.ఎస్ రాజు, అమీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాధ బాధితుల్ని పరామర్శించిన జ్యోతుల

**● పార్టీ అండగా ఉంటుందని భరోసా**

**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 31:** స్థానిక గోకవరం రోడ్డులో గల మానేపల్లి రామకృష్ణకు చెందిన కిరాణా షాపు షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నికి ఆహుతి అయింది. సుమారు పది లక్షల విలువైన సామాన్లు పూర్తిగా ఖాళీ బూడిద అయిపోయాయి. విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ప్రమాద స్థానానికి వెళ్లి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కాలిపోయిన షాపును పరిశీలించి ప్రభుత్వం ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని వీరికి తగిన సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి



భద్రం, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు జిల్లా వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి బోండా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం



**● మూల్యం చెల్లించుకోక తప్పదు**
**: కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి**

**మంత్రాలయం (చైతన్యరథం) అక్టోబర్ 31:** మాది రైతుల పార్టీ అంటూ ఊదరగొట్టిన జగన్‌రెడ్డి... అధికారంలోకి వచ్చాక రైతు సమస్యలను గాలికొదిలేసిందని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి, మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కోసిగి మండలంలోని పులికనుమ ప్రాజెక్టును మండల కన్వీనర్ జ్ఞానేష్ అధ్యక్షతన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభించిన పులికనుమ ప్రాజెక్టును అప్పటి ఎమ్మెల్యేలు కమీషన్లు తీసుకోని నిర్లక్ష్యము చేస్తూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ పాలకుర్తి తిక్కారెడ్డి అధ్వర్యంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషితో పులికనుమ ప్రాజెక్టు చేపడితే దానిపై వైసీపీ నాయకులు కావాలనే స్టే తీసుకొచ్చారని, కానీ నేటి వరకు ఆ పులికనుమ ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే పులికనమ ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి ఇంత వరకు ఏ విధమైన పనులు చేపట్టలేదన్నారు. తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, లక్కిసాగరం లక్ష్మారెడ్డి, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి నాడిగేని అయ్యన్న, సుధాకర్ శెట్టి, కృష్ణా రెడ్డి, పరమేశ్వర రెడ్డి, రంగమూని,కదిరికోట ఆదేన్న, అల్తాఫ్, హరిప్రసాద్ రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, సీనియర్ నాయకులు నాడిగేని రంగన్న, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతినే రాజధానిగా కొనసాగించాలి

**● రాయదుర్గం ఎమ్.ఆర్.వోకు వినతి**



**రాయదుర్గం (చైతన్యరథం) అక్టోబర్ 31:** అమరావతినే రాజధానిగా కొనసాగించి, అభివృద్ధి చేయాలని రాయదుర్గం ఎమ్.ఆర్.వోకు పట్టణ టీడీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇనయత్, జిల్లా వాణిజ్య సెల్ కమిటీ అధ్యక్షుడు గాజుల వెంకటేశులు, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు కడ్డిపూడి మహబూబ్ బాషా, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముదిగల్లు జ్యోతి, నియోజకవర్గ మహిళ కమిటీ అధ్యక్షురాలు బండి భారతి, జిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి పోరాళ్ల సురేంద్ర,జిల్లా బిసి సెల్ కార్యదర్శులు ధనర్జున, భజంత్రీ కృష్ణ, ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు మల్లి, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఉస్మాన్, మాజీ కౌన్సిలర్లు నాయకులు తిప్పేస్వామి, నాయకుల మారెప్ప, వై. వెంకటేశులు, నాయకులు బీగాల వేణు, కెడిమి తిప్పేస్వామి, నాగరాజు నాయక్, పైతోట రామంజి, ఆటో మల్లెషి, ఘోర ఖలందర్, తమ్మన్న, ఖైదీ వెంకటేశులు,రావుత్ రాజశేఖర్, కురుబ ఎల్లప్ప, దాసరి సత్తి, ఇబ్రహీం, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గంలో టీఎన్ఎస్ఎఫ్ నేతల అక్రమ అరెస్టు



**కళ్యాణదుర్గం (చైతన్యరథం) అక్టోబర్ 31:** జగన్ ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసనను పోలీసులు అడ్డుకొని అక్రమంగా స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలీసులు స్టేషన్‌కు వెళ్లి టీఎన్ఎస్ఎఫ్ నాయకులకు సంఘీభావం తెలిపి, సొంత పూచీకత్తుపై విడుదల చేయించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, సీనియర్ నాయకుడు మోరేపల్లి మల్లికార్జున, ఉన్నం మారుతి చౌదరి, అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వై.పి రమేష్, పాపంపల్లి రామాంజనేయులు, ఆర్.జి శివశంకర్, వైస్ ఎంపిపి గోళ్ళ వెంకటేశులు, పట్టణ ప్రధాన కార్యదర్శి సత్తి, వైస్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, మోరేపల్లి రాము, సర్పంచ్ లాల్ కృష్ణ, బసంపల్లి హనుమంతరెడ్డి, గొర్ల గోవిందరాజులు, ఉటంకి రామాంజనేయులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దేశానికి పటేల్ సేవలు చిరస్మరణీయం

● మచిలీపట్నంలో పటేల్ జయంతి వేడుకలు



మచిలీపట్నం (చైతన్యరథం) అక్టోబర్ 31: స్థరార్ వల్లభాయి పటేల్ ఈ దేశానికి మొదటి ఉపప్రధానిగా, హోంశాఖ మంత్రిగా దేశానికే ఎనలేని సేవలు అందించారని, దేశ స్వతంత్ర్యం కోసం పోరాటం చేయడంతో పాటు, రాజ్యాంగ నిర్మాణంలో పాలుపంచుకున్న గొప్ప వ్యక్తి పటేల్ అని మాజీ ఎంపీ కొనకొళ్ల నారాయణరావు కీర్తించారు. సోమవారం మచిలీపట్టణం పార్లమెంట్ కార్యాలయంలో ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయి పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ... ఆనాడు బ్రిటీష్ వారు మనదేశాన్ని వదిలి వెళ్ళేటప్పుడు దేశంలోని సంస్థానాలకు స్వయం ప్రతిపత్తి కట్టబెట్టి వెళ్లారు. కారణంగా వారు తమ సొంత నిర్ణయాలు తీసుకోని పరిపాలన చేయడం ద్వారా దేశం అనేక విధాలుగా నష్టపోతుందని భావించి 500లకు పైగా ఉన్న సంస్థానాలను భారత్ యూనియన్‌లో విలీనం చేసేలా వారిని ప్రభావితం చేయడంలో ఆయన ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. దేశానికే ఐక్యత బాట వేసిన మహోన్నత వ్యక్తి స్థరార్ వల్లభాయి పటేల్ అని కొనకళ్ల జగన్నాథరావు కొనియాడారు. దేశానికీ ఐక్యత బాట వేసిన మహోన్నత వ్యక్తి అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా, మాజీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మారకాని పరబ్రహ్మం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సంత కీర్తి,19 డివిజన్ కార్పొరేటర్ దేవరపల్లి అనిత, టౌన్ ప్రెసిడెంట్ ఇలియాస్ పాషా, రురల్ ప్రెసిడెంట్ కుంచె నాని, టౌన్ ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల కాంతారావు, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, మచిలీపట్నం మహిళా టౌన్ అధ్యక్షురాలు లంకిశెట్టి నీరజ, పార్లమెంట్ నాయకురాలు లతీఫున్నీసా, బీసీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దేవరపల్లి కోటి, పార్లమెంట్ ప్రచార కార్యదర్శి ఫణి కుమార్, గోకుల్ శివ, తెలుగు యువత నాయకుడు లంకె హరి, పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుడు బొప్పేపల్లి రవిపై దాడి చేయడం హేయం



శింగనమల (చైతన్యరథం) అక్టోబర్ 31: యల్లనూరు మండలం బొప్పేపల్లి గ్రామ నాయకుడు రవీంద్రారెడ్డిపై వైసీపీ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసా నాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పుట్లూరు, ఎల్లనూర్ మండల నాయకులతో కలిసి బాధితుడిని పరామర్శించిన ఆయన భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. టీడీపీ కార్యకర్తలు, నాయకులు, మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. గ్రామాల్లో టీడీపీ కార్యకర్తలు ప్రశాంతంగా ఉంటే వైసీపీ నాయకులు రెచ్చగొట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి సంఘటనపై దర్యాప్తు చేసి తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం దాడి విషయాలపై ఆరా తీసి, జిల్లా అధ్యక్షుడు కాల్వ శ్రీనివాసులతో ఫోన్‌లో మాట్లాడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి సుదర్శన్‌నాయుడు, మాజీ జెడ్పీటీసీ రామలింగారెడ్డి, నాయకులు రవిచంద్ర నాయుడు, దస్తగిరి, మల్లెపల్లి చంద్ర, నాగేశ్వర రెడ్డి, లక్ష్మిరెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై దృష్టి సారించాలి : వర్ల కుమార్ రాజా

● స్పందనలో టీడీపీ నేతల ఫిర్యాదు



పామర్రు (చైతన్యరథం) అక్టోబర్ 31: పామర్రు మండలం పెదమద్దాలి గ్రామం హరిజనవాడలో డ్రైనేజీలు సరిగ్గా లేనందున మురుగునీరు అక్కడ నివాసం ఉంటున్న ఇళ్లలోకి వస్తున్నాయని, సీసీ రోడ్లు కూడా సరిగ్గా లేవని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వర్ల కుమార్ రాజా జిల్లా కలెక్టర్‌కు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. అనేక చోట్ల పారిశుధ్యం పనులు జరగడంలేదని, ఫలితంగా ప్రజలు అనారోగ్యానికి గురౌతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పామర్రు మండల సెక్రటరీ ఈడే నాని తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి

● శ్రేణులకు గుమ్మడి సంధ్యారాణి సూచన



అరకు (చైతన్యరథం) అక్టోబర్ 31: 2024లో టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పని చేయాలని శ్రేణులకు అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు గుమ్మడి సంధ్యారాణి సూచించారు. సోమవారం పార్వతీపురం, మన్యం జిల్లా టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ... గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పని చేయాలన్నారు. సభ్యత్వ కార్యక్రమం ప్రారంభమైనందున రెన్యువల్ చేయించడంతోపాటు కొత్తవారు పార్టీ సభ్యత్వం తీసుకొనేలా చర్యలు చేపట్టాలన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ వైఖరిపై ప్రతి ఒక్కరూ గళమెత్తాలని, అరాచకపాలనకు ఓటుతో బుద్దిచెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, శత్రుచర్ల విజయరామరాజు, కురుపాం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తోయక జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవితాలతో జగన్‌రెడ్డి చెలగాటం

● తక్కెళ్లపాడులో ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ బాదుడే బాదుడు





పొన్నూరు (చైతన్యరథం) అక్టోబర్ 31: జగన్ రెడ్డి ప్రభుత్వంలో నిత్యావసరాలు, గ్యాస్, పెట్రోల్-డీజిల్, కరెంట్, ఆర్టీసీ చార్జీలు పెంపును నిరసిస్తూ సోమవారం నియోజకవర్గ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పెదకాకాని మండలం తక్కెళ్లపాడు గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ అరాచకాల్ని వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక కరపత్రాన్ని ఆయన ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ... పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలతో వైసీపీ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని ప్రభుత్వ అసమర్థ విధానాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. రాష్ట్రాన్ని సీఎం జగన్ అప్పులుపాలు చేసి తన జేబులు నింపుకుంటున్నాడని, తెలుగుదేశం అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయగలిగిన సత్తా ఒక్క టీడీపీకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ టీడీపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు టిడ్కో ఫేస్-2 గృహాలు కేటాయించాలి



తెనాలి (చైతన్యరథం) అక్టోబర్ 31: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టిడ్కో ఫేస్-2 గృహాల నిర్మాణం పూర్తిగా ఆగిపోయిందని, వెంటనే వాటిని పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించాలని టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ కోరారు. సోమవారం తెనాలి పట్టణంలో గత ప్రభుత్వ హయాంలో 50% నిర్మించిన టిడ్కో ఫేస్-2 గృహాలను ఆయన పరిశీలించారు. గత టీడీపీ హయాంలో పేదలకు నాణ్యమైన పక్కా గృహాలు కల్పించాలనే ఉద్దేశంతోనే షీర్‌వాల్ టెక్నాలజీ ఉపయోగించి టిడ్కో గృహాలు నిర్మించడం జరిగిందని, వాటిని జగన్‌రెడ్డి ఇప్పటి వరకు లబ్ధిదారులకు కేటాయించలేదన్నారు. జగనన్న కాలనీలతో పేరుతో ఇచ్చిన భూముల్లో వైసీపీ నేతలు రియల్ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటే అధికారలు చూస్తూ ఉండటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హంద్రీనీవా ద్వారా సాగునీటిని అందించాలి : కోట్ల సుజాతమ్మ

● వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆందోళన



హంద్రీనీవా (చైతన్యరథం) అక్టోబర్ 31: నియోజకవర్గంలోని పలు గ్రామాలకు హంద్రీనివా కాలువ ద్వారా సాగునీరు అందించాలని వైసీపీ ప్రభుత్వాన్ని కోట్ల సుజాతమ్మ డిమాండ్ చేశారు. సోమవారం ఆమె ఆధ్వర్యంలో పలువరు రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఎత్తిపోతల పథకం విద్యుత్ బకాయిలు చెల్లించకుండా ఉన్నందువల్లే హంద్రీనీవా కాలువకు నీరు అందడం లేదని, కనీసం విద్యుత్ బకాయిలు చెల్లించలేని దౌర్భాగ్య పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం ఉందని విమర్శించారు. వైసీపీ నాయకులకు వారి స్వలాభమే తప్ప రైతుల సంక్షేమం పట్టదని, సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వము అందించే రైతు భరోసి డబ్బులు ఏ రైతు కూడా ఉపయోగపడడం లేదని వ్యాఖ్యానించారు. అధిక వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, బిడిగింజల రంగన్న, ఉచ్చిరప్ప, మాజీ ఎంపీటీసీలు రామారావు నాయుడు, వీరేష్, వెంకటేష్, సర్పంచులు భాస్కర్, రామప్ప, హనుమంతు, శశి రెడ్డి, నక్క నరసింహుడు, మహేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీలు తిమ్మప్ప, కమల్ సాహెబ్, సీనియర్ నాయకులు మల్లయ్య, మల్లికార్జున్ గౌడ్, మాలిక్ భాషా, వెంకటస్వామి గౌడ్, రాందాస్ గౌడ్, రాజగోపాల్ గౌడ్, సురేంద్ర గౌడ్, నాగేష్, చిన్న రాముడు, జనార్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బడే సాహెబ్, డీలర్ బండ్లయ్య, మస్తాన్, తెలుగు యువత నాయకులు రాజా సాబ్, కాసిం, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పెద్దయ్య, ఐ టీడీపీ నాయకులు రామంజి, తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్.ఎఫ్ పథకం ఏమైంది?

● గద్దె రామమోహన్ సూటిప్రశ్న



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 31: అత్యవసరంగా వైద్యం చేయించుకునే పేదల కోసం గత ప్రభుత్వం ఇచ్చిన సి.ఎం.ఆర్.ఎఫ్ పథకం పేదలకు సంజీవనిలాగా ఉండేదని, అటువంటి పేదల సంజీవనిగా ముద్రపడిన సి.ఎం.ఆర్.ఎఫ్ పథకం జగన్ ప్రభుత్వంలో ఏమైందని శాసనసభ్యులు గద్దె రామమోహన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం ఉదయం 16వ డివిజన్ రామలింగేశ్వరనగర్ కళానగర్ శాసనసభ్యులు గద్దె రామమోహన్ బాదుడే-బాదుడు కార్యక్రమం నిర్వహించి, స్థానికుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం స్వయం ఉపాధి నిమిత్తం ఎస్, కుమారికి రూ.15 వేలు విలువ చేసే తోపుడు బండి, ఎస్. శివకు రూ.25 వేలు విలువ చేసే ఇస్త్రీ బండిని గద్దె రామమోహన్ సొంత నిధులతో అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు ప్రైవేట్ ఆస్పత్రుల్లో అత్యవసర వైద్యం చేయించుకోవడం కష్టమైన విషయమని, ఆరోగ్య శ్రీ కూడా 2 రోజుల సమయం పడుతుందని, అటువంటి సమయంలో ఆ పేదలు అప్పులు తెచ్చి వైద్యం చేయించుకోవడం జరిగేదన్నారు. అటువంటి వారి కోసం చంద్రబాబు గత ప్రభుత్వంలో సి.ఎం.ఆర్.ఎఫ్. అనే పథకం ద్వారా వేలాది మందికి కోట్లాది రూపాయలు అందించారన్నారు. దాంతో అప్పులు చేసిన వారు సి.ఎం.ఆర్.ఎఫ్ వచ్చిన తరువాత వారి అప్పులు తీర్చుకొని కొంత ఉపశమనం పొందేవారన్నారు. ఒక్క తూర్పు నియోజకవర్గంలోనే అనేక మందికి వైద్యం కోసం సుమారు రూ.15 కోట్లకు పైగా అందజేయడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సీ.ఎం.ఆర్.ఎఫ్‌పై తాము ప్రశ్నించిన ప్రతిసారీ కాకి లెక్కలు చెబుతున్నారని, అసలు ఎంత మందికి సి.ఎం.ఆర్.ఎఫ్. ఇచ్చారో అధికారికంగా చెప్పాలని గద్దె రామమోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు రత్నం రమేష్, శింగంశెట్టి రమేష్, ఉప్పిశెట్టి లీలావతి, కె.బాబూరావు, బానోతు జగన్నాయక్, పాశం శ్రీనివాసరావు, సూతి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా లేదు : జయమంగళ

● బీసీల గొంతు కోసిన జగన్‌రెడ్డి



కైకలూరు (చైతన్యరథం) అక్టోబర్ 31: జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని, నిధులు లేని పదవులు బీసీలకు కట్టబెట్టి ఆ సామాజికవర్గ గొంతు కోశారని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జయమంగళ వెంకటరమణ వ్యాఖ్యానించారు. మంగళవారం రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండవల్లి మండలం లింగాల మరియు అల్లినగరం గ్రామాలలో పర్యటించారు. వివిధ కార్పొరేషన్లు ద్వారా గతంలో రుణాలు మంజూరు చేస్తే నేడు ఎటువంటి రుణాలు లబ్ధిదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో నిత్యావసరాల ధరలు ఆకాశానంటాయని, ఉప్పు, పప్పు, నూనె, బియ్యం, విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు ఇలా అన్ని విధాలుగా ప్రజల్ని జగన్‌రెడ్డి దోచుకుంటున్నారని అన్నారు. పేదలకు ఇచ్చే సంక్షేమ పథకాల్లో కోతపెడుతున్న జగన్‌రెడ్డి... సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిని ఆశీర్వదించండి



కర్నూలు (చైతన్యరథం) అక్టోబర్ 31: టీడీపీ బలపరిచిన పట్టభద్రుల పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థిని ఆశీర్వదించాలని టీడీపీ సీనియర్ నాయకులు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు వైపి రమేష్ ప్రచారం నిర్వహించారు. సోమవారం పట్టణంలోని స్థానిక శ్రీవివేకానంద , రత్నకర్ విద్యా సంస్థలలో పని చేస్తున్న పట్టపద్రులను కలిసి టీడీపీ బలపరిచిన అభ్యర్థి కే మీ అమూల్యమైన ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం తప్పకుండా పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తమ ఓటు నమోదు చేయించుకోవాలన్నారు. మీతో పాటు మీకు తెలిసిన వారితో కూడా ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటర్ల జాబితాలో నమోదు చేయించుకొనేలా చైతన్యం తీసుకురావాలని కోరారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పకుండా తెదేపా బలపరుస్తున్న అభ్యర్థి భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

## ఎమ్మెల్యే వంశీని ఓడించడమే లక్ష్యంగా పనిచేయాలి : బచ్చుల అర్జునుడు



గన్నవరం (చైతన్యరథం) అక్టోబర్ 31: ఎమ్మెల్యే వంశీని వచ్చే ఎన్నికల్లో ఓడించడమే లక్ష్యంగా పనిచేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం కోడూరుపాడు మరియు బిల్లనపల్లి గ్రామాలలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "తెలుగుదేశం పార్టీ గ్రామ చైతన్య కార్యక్రమం" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ గన్నవరం నియోజకవర్గంలో విజయకేతనం ఎగురవేస్తుందని తెలిపారు. 2024 ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో వల్లభనేని వంశీ మోహన్‌ని ఓడించడమే లక్ష్యంగా గ్రామాలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజల నుంచి వస్తున్న వ్యతిరేకత దీనికి నిదర్శనం అని తెలిపారు. గ్రామాలలో సమస్యలు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు గాలికి వదిలేసిన ఎమ్మెల్యే అని మండిపడ్డారు. ప్రభుత్వ వ్యతిరేకతను తెలుగుదేశం పార్టీ వైపు మలుచుకునేలా గ్రామాలలో కార్యకర్తలు నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ముందుగా గ్రామాలలో బూత్ స్థాయి నుండి ఓటర్ లిస్ట్ వెరిఫికేషన్ మరియు పార్టీ సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, సీనియర్ నాయకుడు చిరుమామిళ్ల సూర్యం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండపల్లి వేంకటేశ్వరరావు, బిల్లనపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడుఎదురువాద కిరణ్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, హరినే పల్లి సూరిబాబు, పూడి శివ, గరికపాటి మోహన్ రవి, గండి యాదయ్య, కొలుసు రాంబాబు, వీర్ల లక్ష్మణ, కొలుసు రామకృష్ణ, గోవిందయ్య, రెంటపల్లి సునీత, మెడ బలిమి కీర్తి, షేక్ షన్ను, సింగవరపు బాల, ఉడుగు బాబు, కాలపాల రంగారావు, పరశు రాముడు, వేంకటేశ్వరరావు, అంకరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ అభ్యర్థిని గెలిపించాలి : సోమిరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం) అక్టోబర్ 31: నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఆత్మకూరు నియోజకవర్గ నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు ఆన్లైన్లో నమోదు చేసుకున్న ఆర్డిఓ ఆఫీసులో సబ్మిట్ చేసిన బిఎల్వోలు వచ్చి వెరిఫై చేయాలన్న రూల్ పెట్టారని ఒకవేళ ఒరిజినల్ సర్టిఫికెట్ చూపించిన ఓటర్ ఉండాలన్న రూల్ పెట్టారని వీటితో అధికార దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఓటర్ లేకపోయినా, ఇంట్లో వారు ఒరిజినల్ సర్టిఫికెట్ చూపితే ఓటును యాక్సెప్ట్ చేయాలని ఎలక్షన్ కమిషన్‌ను కోరారు. ఒరిజినల్ సర్టిఫికెట్లు చూపించిన వెరిఫికేషన్కు వెళ్లకుండానే వారు లేరని ఉద్దేశపూర్వకంగా రిజెక్ట్ చేసినా బిఎల్ఓలపై ఎలక్షన్ కమిషన్కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. గతంలో ఉన్న ఓటర్ లిస్టుకే చేర్పులు వచ్చేవని కానీ ఇప్పుడు పాత ఓటర్ లిస్ట్ ను పూర్తిగా రద్దు చేసి కొత్తది తయారు చేస్తున్నారని దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి అవకతవకలు లేకుండా ఓటర్ నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ.. నాయకులకు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గూర్చి ఓటరు వెరిఫికేషన్ గూర్చి ఓటర్ల మార్పులు చేర్పులు తొలగింపులు గూర్చి వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు చేర్పించాలని, ఓటర్ వెరిఫికేషన్, సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలు పెట్టాలని సూచించారు. అనంతరం తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ను నియోజకవర్గ నాయకులకు పరిచయం చేశారు.

## జగన్‌రెడ్డి పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదు

- పెనుకొండలో బీకె పార్థసారథి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



పెనుకొండ (చైతన్యరథం) అక్టోబర్ 31 : జగన్‌రెడ్డి పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితి లేదని, సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తూ ప్రజల్ని ధరల భారంతో, పన్నుల రూపంలో దోచుకుంటున్నారని హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు బి.కె పార్థసారథి వ్యాఖ్యానించారు. సోమవారం పెనుకొండ పట్టణం లోని జీఐసీ కాలనీ, వజ్రలపేట, ఆల్విన్ కాలనీ (15,16,18 వార్డులో) నిర్వహించిన బాదుడే బాదుడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీమతి సవితమ్మ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తేమశాతంతో సంబంధం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- పశ్చిమగోదావరి తెలుగురైతు అధ్యక్షుడు రాంప్రసాద్ డిమాండ్



తాడేపల్లిగూడెం (చైతన్యరథం), అక్టోబర్ 31: రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకొనే విషయంలో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతోందని పశ్చిమగోదావరి జిల్లా తెలుగురైతు అధ్యక్షులు పాతూరి రామ్ ప్రసాద్ చౌదరి పేర్కొన్నారు. సార్వా సాగు ధాన్యం ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశించిన తేమ శాతం లోపు రావడం సాధ్యం కాదన్నారు. వర్షాకాలంలో సార్వ సాగులో రైతులు ధాన్యం మాసుళ్ళ చేసుకోవడం కష్టమని, ఏ టైమ్ లో వర్షం వస్తుందో తెలియని పరిస్థితుల్లో ధాన్యం ఆరబెట్టడం రైతులకు కష్టసాధ్యమన్నారు. రైతుల పుంతరోడ్లను కూడా జగన్ ప్రభుత్వం ఇళ్ళస్థలాలకు ఇవ్వడం వల్ల ధాన్యం ఆరబెట్టుకోనే స్థలాలు కూడా కరువయ్యాయన్నారు. రైతుభరోసా కేంద్రాల చుట్టూ రైతు తిరిగే పరిస్థితి లేదన్నారు. రైతుల పండించిన ధాన్యాన్ని తేమ శాతంతో సంబంధం లేకుండా మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయలని రాంప్రసాద్ డిమాండ్ చేశారు.

## చిలకలూరిపేట బాధితులకు అందని వైద్యం

- టిడిపి నేతలకు బందారు వంశీ పరామర్శ
- ఆసుపత్రి ఎదుట టిడిపి శ్రేణుల ఆందోళన



చిలకలూరిపేట (చైతన్యరథం), అక్టోబర్ 31: చిలకలూరిపేటలో వైద్య, ఆరోగ్యమంత్రి విడదల రజనిని వివిధ సమస్యలపై ప్రశ్నించిన 14వ వార్డుకు చెందిన మాజీ సైనికుడు బాజీ, అతని సోదరుడు ఖాశీంలను వైసిపి గూండాలు గాయపర్చిన నేపథ్యంలో గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బందారు వంశీకృష్ణ బాజీని పరామర్శించేందుకు వెళ్లారు. నిన్న రాత్రి 9 గంటలకు హాస్పటల్లో అడ్మిట్ అయినప్పటికీ కూడా 24గంటలు గడిచినా డాక్టర్లు పరీక్షించలేదని, కనీసం బెడ్ కూడా ఇవ్వలేదన్నారు. బాజీకి వైద్యం జరుగుతున్న తీరుపై అసంతృప్తి వ్యక్తంచేసిన మౌలానా ముస్తాక్ అహ్మద్ కు సరైన సమాధానం రాకపోవడంతో ఆసుపత్రి ఎదుట ముస్లిం సంఘాల నేతలతో ధర్నా నిర్వహించారు. ఈ ఆందోళనకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి కోవెలమూడి రవీంద్ర మద్దతు తెలిపారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ ప్రభావతి ధర్నా శిబిరం వద్దకు వచ్చి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటాను అని హామీఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# జగన్‌రెడ్డి పాలన ఆ పార్టీ నేతలకే నచ్చడం లేదు

● కిమిడి కళా వెంకట్రావు



ఎచ్చెర్ల (చైతన్యరథం) అక్టోబర్ 31: జగన్‌రెడ్డి పాలన వైసీపీ నేతలకే నచ్చడం లేదని, కాబట్టే ఆపార్టీని వీడి నేడు ప్రతిఒక్కరూ టీడీపీ వైపు చూస్తున్నారని మాజీ మంత్రి కిమిడి కళావెంకట్రావు వ్యాఖ్యానించారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మండలంలో శ్రేణులు ఆయనకు భారీ స్వాగం పలికారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన పలువురు నేతలు టీడీపీలో చేరారు. వారికి పార్టీ కుండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పెరిగిన నిత్యావసర ధరలు, డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలని ఈ సందర్భంగా కళా డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇంటింటికి ర్యాలీగా తిరుగుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి సురేష్‌తో పాటు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్యవర్గ సభ్యులు, కొత్త కుంకాం గ్రామ ప్రజలు, మహిళలు, యువత, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలి : భూపేష్‌రెడ్డి



జమ్మలమడుగు (చైతన్యరథం) అక్టోబర్ 31: పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డి(సుబ్బరామిరెడ్డి) అన్నారు. సోమవారం నగర పంచాయతీ పరిధిలోని సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాల మరియు శ్రీనివాస డిగ్రీ కళాశాలలో ఓటు నమోదుపై జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు పశ్చిమ రాయలసీమ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మద్దతు ఇవ్వాలన్నారు. నిరుద్యోగుల సమస్యలపై పోరాడలన్నా, వారికి అండగా నిలవాలన్నా విధాన పరిషత్‌లో టిడిపి బలంగా ఉండాలన్నారు. 2019 అక్టోబర్ మాసానికి డిగ్రీ, ఇంజనీరింగ్, డిగ్రీకి సమానమైన డిప్లొమా, ఓపెన్ డిగ్రీ,ఎంబీబియస్, అగ్రికల్చర్, ఆయుర్వేదిక్, పూర్తి చేసినవారు అర్హులన్నారు. కావున ప్రతి ఒక్క పట్టా భద్రుడు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు.

# రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా.. లేదా?: దేవినేని ఉమా

● జక్కంపూడి కాలనీలో పర్యటన



మైలవరం (చైతన్యరథం) అక్టోబర్ 31: రాష్ట్రంలోని అధికారులంతా ప్రజా సమస్యలను గాలికొదిలేశారని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. సోమవారం నాడు ఆత్మీయ సమావేశాల్లో భాగంగా విజయవాడ రూరల్ మండలం, జక్కంపూడి కాలనీలో 16వ రోజు 227 నుండి 232 మరియు 248 నుండి 251 బ్లాకుల్లో పర్యటించి స్థానికులు, మహిళలతో సమావేశమయ్యారు. పక్షం రోజులుగా ప్రజా సమస్యలపై ఏకరువు పెడుతున్నా ఒక్క అధికారి స్పందించడం లేదంటే ప్రభుత్వం ఉందా, లేదా అనే అనుమానం కలుగుతోందన్నారు. సుమారు 25వేల మంది కాలనీ ప్రజలు నానా బాధలు పడుతున్నా ఎవరికీ పట్టడంలేదన్నారు. టీడీపీ హయాంలో అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేవారని, వైసీపీ పాలనలో అందుకు భిన్నమైన పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శారదాదేవి, పరుచూరి శ్రావణి, సుందర వెంకట లక్ష్మీ కళ్యాణి, వేల్పుల మేరి రాణి, దుర్గాంభ, విశ్వనాధ వెంకటేశ్వరరావు, ఘంటా కిషోర్, తోట శ్రీదేవి, జక్కంపూడి పార్టీ నేతలు గద్దల శివాజీ, అన్నం హనుమంతరావు, బోయిన సుబ్రహ్మణ్యం, పోలుదాసు వెంకట రమణ, షేక్ వలీ, దాసరి శ్రీనివాసరావు, దాసరి శ్రీనివాసరావు, చిన్న అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేద్దాం

● వై.వి.బి రాజేంద్రప్రసాద్ పిలుపు




ఫ్లోరిడా (చైతన్యరథం) అక్టోబర్ 31: టీడీపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేద్దామని శ్రేణులకు వై.వి.బి రాజేంద్రప్రసాద్ పిలుపు నిచ్చారు. ఫ్లోరిడా రాష్ట్రంలోని టాంపా నగరంలో ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో జరిగిన మీట్ అండ్ గ్రీట్ సభకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెంది ఆంధ్ర ప్రదేశ్ అంటే అభివృద్ధి ప్రదేశ్‌గా ఉండేదనీ, జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచకం, అవినీతి, అక్రమాలకు చిరునామాగా మారిపోయిందన్నారు. అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్ళీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెంది ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నా చంద్రబాబు నాయకత్వ మొక్కటే మార్గమని అన్నారు. అందుకనే నాయకులందరూ చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేయడమే ఏకైక లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. మరో అతిథిగా పాల్గొన్న టిడిపి సీనియర్ నాయకులు ఏ.వీ రమణ మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి తన సైకో మనస్తత్వంతో కుల, మత, ప్రాంత విద్వేషాలను రెచ్చగొడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను భయపెడుతూ రాక్షసానందం పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నాట్స్ చైర్మెన్ గుత్తికొండ గుత్తికొండ శ్రీనివాసులు ప్రసంగిస్తూ... చంద్రబాబు పాలనలో ప్రవాస భారతీయులు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఉత్సాహంగా ముందుకు వచ్చేవారనీ కానీ ప్రస్తుత జగన్ అరాచక పాలనలో ప్రవాస భారతీయులు అసలు ఆంధ్రప్రదేశ్‌కి రావడానికే భయపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త దేవయ్య పగిడిపాటి, ప్రముఖ ఐటీ కంపెనీ అధినేత వీరమాచినేని శ్రీధర్, శ్రీనాథ్‌రావుల, శ్రీనివాస్ మల్లాది, టీడీపీ ఇన్‌ఛార్జ్ అజయ్ దండమూడి, ప్రశాంత్ పిన్నమనేని, శివ తాళ్లూరి, ప్రసాద్ కొసరాజు, నాగేంద్ర తుమ్మల, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# యర్రగొండపాలెంలో ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



యర్రగొండపాలెం (చైతన్యరథం) అక్టోబర్ 31: జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారని, నిత్యావసరాల ధరలతో పాటు పన్నులు భారీగా వేసి ప్రజల్ని దోచుకుంటున్నారని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు వ్యాఖ్యానించారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం మండలం కొలుకుల గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, వేగినాటి శ్రీను, కామేపల్లి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, చెవుల అంజయ్య, చిట్యాల వెంగాల్ రెడ్డి, షేక్.మస్తాన్ వలీ, షేక్.ఇస్మాయిల్, కొత్త భాస్కర్, షేక్.వలి, ఐటీడీపీ చేకూరి నాగరాజు, లక్ష్మయ్య, కొలుకుల సర్పంచ్ ఏలుపుల రాజయ్య, గోళ్ళ కోటయ్య, కర్రే కసాయ్యా, మాజీ ఎంపీటీసీ లు గుమ్మ గంగరాజు, గోపతి వెంకయ్య, నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు


మన ప్రభుత్వంలో
✓ నియంత్రణలో ధరలు
✓ పెట్టుబడులు, ఉద్యోగాలు
✓ మంచి రహదారులు
✓ రెట్టింపు సంక్షేమం
✓ శాంతి భద్రతలు
✓ రైతన్నకు మద్దతు ధర
✓ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చేయూత
నా ప్రభుత్వంలో..
✗ బాదుడే బాదుడు
✗ పారిపోయిన పెట్టుబడులు
✗ రహదారులు అధ్వానం
✗ అప్పులు
✗ అరాచకాలు, అక్రమాలు
✗ ఎస్సీ, ఎస్టీ, బీసీల అణిచివేత
✗ సహజ వనరుల దోపిడీ


ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ మాటల్లో
జగన్ రెడ్డి పదవీ వ్యామోహం బయటపడింది
జగన్ పదవీకాంక్షకు సాయపడ్డా!
దానికంటే కాంగ్రెస్‌ను బాగుచేసి ఉండాల్సింది
గాడ్సే సిద్ధాంతాన్ని.. గాంధీ కాంగ్రెస్‌తోనే ఓడించగలం!
గ్రహించడానికి చాలా టైం పట్టింది
బీజేపీ నురగ.. అసలు కాఫీ సంఘ్
నితీశ్ ముమ్మాటికీ బీజేపీ ఏజెంటే
వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్పష్టీకరణ
ఏపీలో జగన్ రెడ్డి దారుణ పాలన చూసి
పీకే పశ్చాత్తాపం... జగన్ రెడ్డిని గెలిపించకుండా
ఉండాల్సిందని ఆవేదన